www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 350 | ఆదివారం, 17 మే, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 350 | SUNDAY, MAY 17, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## బోగస్ ఓట్లకు చెక్

- ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే 'సర్' లక్ష్యం
- రాష్ట్రంలో జూన్ 25నుంచి ప్రక్రియ
- 64.38% ఓటర్ల మ్యాపింగ్ పూర్తి
- సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1950ను సంప్రదించాలి
- మీడియాకు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి

2లో..



## మళ్లీ పెట్రో వాత?

- 2, 3 వారాల్లో పెట్రోల్, డీజిల్‌పై రూ.10 పెంపు?
- నష్టాల భర్తీకి పెంచే యోచనలో కంపెనీలు
- నిపుణుల అంచనా.. ద్రవ్యోల్బణంపై హెచ్చరిక

**న్యూఢిల్లీ, మే 16:** ప్రజలపై మళ్లీ పెట్రో పిడుగు పడనున్నదా? అవుననే అంటున్నారు ఆర్థికవేత్తలు. పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ.10 వరకు మరింత పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. దేశీయ ఇంధన రిటైల్ మార్కెట్‌లో దాదాపు 90% వాటాను కలిగి ఉన్న ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు(ఓఎంసీ) శుక్రవారం పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.3 చొప్పున పెంచాయి. అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతల నడుమ ముడి చమురు ధరలు పెరుగుతూ ఉండటం, పశ్చిమాసియా యుద్ధాన్ని ముగించేందుకు జరుగుతున్న శాంతి చర్చలు అనిశ్చితిలో కొనసాగుతుండటంతో ఈ చర్య తీసుకున్నారు. ఇంధనం, వంటగ్యాస్, పాల ధరల పెరుగుదల కారణంగా రానున్న నెలల్లో రిటైల్ ద్రవ్యోల్బణం 0.42% మేర పెరిగే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు.

### 50 శాతం నష్టాల భర్తీకి..!


ముడి చమురు ధరల పెరుగుదలను తట్టుకోవడానికి ఓఎంసీలు సమీప భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.10 వరకు పెంచవచ్చని ఆర్థిక సేవల సంస్థ ఎంకే గ్లోబల్ అంచనా వేసింది. ఒకేసారి లేదా 2, 3 వారాల వ్యవధిలో లీటరుకు రూ.10 పెంపుతో సుమారు 50% నష్టాలను భర్తీ చేయవచ్చని ఆశిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఈ ఏడాది మార్చి 27న కేంద్ర ప్రభుత్వం ఇంధన దిగుమతులపై లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినప్పటికీ ప్రస్తుతం ఓఎంసీలు తాము విక్రయించే ప్రతి లీటర్ ఇంధనంపై రూ.17–18 నష్టపోతున్నాయని ఆర్థిక సంస్థ నివేదిక అంచనా వేసింది. మిగతా 2లో..

# బండి భగీరథ్ అరెస్ట్

## పోక్సో కేసులో 9రోజుల ఉత్కంఠకు తెర

### పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లోనే వైద్య పరీక్షలు

- జడ్జి ఎదుట హాజరు
- 29 వరకు రిమాండ్
- వెంటనే చర్లపల్లి జైలుకు తరలింపు
- ఉదయం నుంచి హైడ్రామా..
- లుక్‌ఔట్ నోటీసులు జారీ..
- పలుచోట్ల సోదాలు





**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 16:** మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌ను ఎట్టకేలకు సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నార్సింగిలోని పోలీసు అకాడమీ వద్ద శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో భగీరథ్‌ను అరెస్టు చేసినట్టు సైబరాబాద్ పోలీసు కమిషనర్ రమేశ్‌రెడ్డి వెల్లడించారు. దీంతో 9 రోజుల హైడ్రామాకు తెరపడింది. తన మైనర్ కుమార్తెను బండి భగీరథ్ లైంగిక వేధింపులకు గురిచేశారని ఆరోపిస్తూ ఆమె తల్లి ఈ నెల 8న పేట్‌బషీరాబాద్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేయడంలో జాప్యం చేశారు. నిందితుడిని అరెస్టు చేయాలని ఓవైపు ప్రజలు, మహిళా, ప్రజా సంఘాల నుంచి డిమాండ్ పెరుగుతుండగా.. భగీరథ్ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించాడు. ఈలోగా కాల్ డాటా (సీడీఆర్) ఆధారంగా పోలీసులు భగీరథ్‌ను పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరుకావాలని పేర్కొంటూ ఈ నెల 13న కరీంనగర్‌లోని అతడి మేనమామకు నోటీసులు అందజేశారు. అయితే ఆ రోజున విచారణకు హాజరుకాని భగీరథ్.. తనకు రెండు రోజుల సమయం ఇస్తే పూర్తి ఆధారాలతో మే 15న హాజరవుతానంటూ పోలీసులకు ఒక మెయిల్ పంపించాడు. అయితే దీనిని పరిగణనలోకి తీసుకోని పోలీసులు నిందితుడికి మరో నోటీసు జారీ చేశారు. మరోవైపు హైకోర్టు సైతం అతడికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ నెల 13 నుంచే భగీరథ్ కోసం గాలింపు ప్రారంభించిన పోలీసులు, అతడు దేశం దాటి పారిపోకుండా 16న లుక్‌అవుట్ నోటీసు జారీచేశారు. నిందితుడి బంధువులు, స్నేహితులు, పరిచయస్తుల ఇండ్లపై నిఘా పెట్టిన పోలీసులు శనివారం బంజారాహిల్స్, కరీంనగర్‌లోని తండ్రి, బంధువుల ఇండ్లలో సోదాలు చేయడంతో భగీరథ్ చుట్టూ ఉచ్చు బిగుసుకుపోయింది. ఎట్టకేలకు శనివారం రాత్రి సైబరాబాద్ పోలీసులు నార్సింగిలోని అప్పా జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

భగీరథ్‌ను తానే పోలీసులకు అప్పగించామని కేంద్రమంత్రి బండి సంజయ్ ఓ ప్రకటనలో వెల్లడించగా.. పోలీసులు మాత్రం తామే అరెస్టు చేశామని చెప్పడం గమనార్హం. భగీరథ్‌ను శనివారం రాత్రి అతని 9.30 గంటల తర్వాత పేట్‌బషీరాబాద్ ఠాణాకు తరలించారు. అక్కడే ప్రత్యేక దర్యాప్తు అధికారి డీసీపీ రితిరాజ్ గైక్వాడ్ రెండు గంటలపాటు నిందితుడిని విచారించారు. నిందితుడికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు మేడ్చల్ పీహెచ్‌సీ వైద్యాధికారిని ఠాణాకు పిలిపించారు. విచారణ అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించి, భగీరథ్‌ను అర్ధరాత్రి సమయంలో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. మేడ్చల్ జిల్లా జడ్జి భగీరథ్‌కు ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారు. అనంతరం పోలీసులు చర్లపల్లి జైలుకు తరలించారు.

### మేజిస్ట్రేట్ ఎదుట బాధితురాలి వాంగ్మూలం

ఈ కేసులో మైనర్ బాధితురాలిని పోలీసులు మేడ్చల్ కోర్టు మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. బాధితురాలు, ఆమె తల్లి మేజిస్ట్రేట్ ఎదుట తమ వాంగ్మూలం ఇచ్చారు. సుమారు 40 నిమిషాలపాటు వారిద్దరు ఇచ్చిన వాంగ్మూలాలను రికార్డు చేశారు. పోలీసులు బాధితురాలి వాంగ్మూలాలను ఇప్పటికే రెండుసార్లు మిగతా 2లో..



## ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

- నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి: మంత్రి సీతక్క సూచన



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే16:** ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మిగతా 2లో..



## ప్రేమను నిరాకరించిందని.. యువతి గొంతు కోసి హత్య

- నిందితుడిపై స్థానికుల దాడి.. సీరియస్
- మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తరలింపు

## బుల్లెట్ బండెక్కిన చంద్రబాబు

**శ్రీకాకుళం, (వార్త వేదిక సూర్య)-మే16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో పర్యటించారు. 'స్వర్ణ ఆంధ్ర'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సమీపంలోని స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్వర ఆర్ట్ గ్యాలరీ'లో గిరిజనులు ప్రత్యేకంగా రూపొందించిన ఓవర్‌కోట్‌ను ఆయన కొనుగోలు చేసి ధరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక'ను సందర్శించారు. పోలీసులను అభినందించిన సీఎం హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనం ఎక్కారు. ఆయన వెంట కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ఉన్నారు.

## సిబిఎస్ఈలో త్రిభాషా విధానం

- ఈ విద్యా సంవత్సరం నుంచి 9, 10 తరగతులకు తప్పనిసరి
- సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ప్రకటన




**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 16:** ఈ విద్యా సంవత్సరం నుంచి 9, 10 విద్యార్థులకు త్రి భాషా విధానాన్ని తప్పనిసరి చేస్తున్నట్టు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ప్రకటించింది. 2026–27 విద్యా సంవత్సరం నుంచి భాషా విధానంలో ప్రధాన మార్పులు తెస్తున్నట్టు ఒక సర్క్యులర్‌లో పేర్కొన్నది. ఈ సవరించిన విధానం జాతీయ విద్యా విధానం 2020, ఎన్‌సీఎఫ్–ఎస్ఈకి అనుగుణంగా చేసినట్టు తెలిపింది. మూడో భాషకు బోర్డు ఎగ్జామ్ ఉండదు. ప్రభుత్వ, ప్రైవేట్ మిగతా 2లో..

## ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు



- భూమ్మీద ప్రపంచ పటంలో పాక్ ఉండదు
- పాక్‌ను నేరుగా హెచ్చరించిన ఆర్మీ చీఫ్ ద్వివేదీ

**న్యూఢిల్లీ, మే16:** ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ భారత్‌పై దాడులు కొనసాగిస్తే ప్రపంచపటంలో పాకిస్థాన్ అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. భౌగోళికంగా ఉండాలా లేక చరిత్రలో కలిసిపోవాలా అనేది పాకిస్థాన్ తేల్చుకోవాలని మిగతా 2లో..




### నీట్ పేపర్ లీక్ కేసు..

## మహిళా లెక్చరర్ అరెస్ట్

- ఎన్‌టిఏకు చెందిన ప్రశ్నాపత్రాల రూపకల్పన కమిటీలో ఆమెది కీలక పాత్ర

**న్యూఢిల్లీ, మే16:** నీట్ యుజి లీక్ ఉదంతంలో సిబిఐ శనివారం బయాలజి మహిళా లెక్చరర్ మనీషా గురునాథ్ మంధరేను అరెస్టు చేసింది. పరీక్షల నిర్వహణ బాధ్యతల్లోని ఎన్‌టిఏకు చెందిన ప్రశ్నాపత్రాల రూపకల్పన మిగతా 2లో..

## నేడు ఎప్‌సెట్ ఫలితాలు




**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే16:** రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాలకు నిర్వహిం చిన టిజిఇఎపిసెట్ 2026 (ఎప్‌సెట్) ఆదివారం ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఎప్‌సెట్ ఫలితాలను మిగతా 2లో..

## ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు

(మొదటి పేజీ తరువాయి)

వార్నింగ్ ఇచ్చారు. భారత్‌పై దాడులు చేసే ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం ఆపాలని ఆయన పాక్‌ను హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకీ వెళ్లదని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. అలాగే గతేడాది పహల్గాం దాడికి ప్రతిస్పందనగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర' గురించి కూడా ద్వివేది మాట్లాడారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాల ఉనికిని 'ఆపరేషన్ సిందూర' ద్వారా ప్రపంచానికి తెలియజేశాం. ఉగ్ర స్థావరాలకు సంబంధించిన ఆధారాలు అందజేశాం. పాకిస్థాన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలి. ఆపరేషన్ సిందూర్ రెండో వెర్షన్ మరింత తీవ్ర స్థాయిలో ఉంటుంది. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ పౌరుల రక్షణ, శ్రేయస్సు విషయంలో రాజీ పడదు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తుంది' అని ద్వివేది తేల్చి చెప్పారు. ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదులను పోషించి, వాళ్లను ఇండియా విదకు ఉసి గొల్పుతే, అప్పుడు ఆ దేశం ఈ భూమ్మీద ఉండాలా లేదా అన్న అంశాన్ని వాళ్లే నిర్ణయించు కోవాల్సి ఉంటుందన్నారు. చరిత్రలో ఆ దేశానికి స్థానం ఉండాలంటే ఉగ్రవాదులను పెంచి పోషించరాదన్నారు. మానేక్‌షా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకవేళ ఆపరేషన్ సింధూర్ చేపట్టడానికి దారి తీసిన పరిస్థితులు మళ్లీ వస్తే ఏం చేస్తారని ఆయన్ను ప్రశ్నించారు. జనరల్ ద్వివేది తన వ్యాఖ్యల్లో పాకిస్తాన్‌కు నేరుగా వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇండియా నిలుస్తుందన్నారు. గత ఏడాది మే 7వ తేదీన పాక్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత పాక్ దాడులు చేసినా.. ఇండియా వాటిని తిప్పికొట్టింది. సుమారు 88 గంటల పాటు రెండు దేశాలు యుద్ధం కొనసాగించాయి. మే 10వ తేదీ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగింది.

## బండి భగీరథ్ అరెస్ట్..

(మొదటి పేజీ తరువాయి)

రికార్డు చేశారు. పాక్సో కేసులో నిందితునిగా భగీరథ్‌కు హైకోర్టు బెయిల్ నిరాకరించడంతో అతడు శనివారం పోలీసుల ఎదుట లొంగిపోనున్న ట్టు ఉదయం వదంతులు వ్యాపించాయి. దీనికితోడు పేట్‌బషీరాబాద్ పోలీసుస్టేషన్, స్థానికంగా ఉన్న పీహెచ్‌సీతోపాటు మేడ్చల్ కోర్టు వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించడంతో వదంతులకు మరింత బలం చేకూరింది. మధ్యాహ్నం సమయంలో నిందితుడు సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో లొంగిపోయాడని, లేదు పీఎస్‌లో సరెండర్ అయ్యాడని, అదీ కాదు నేరుగా న్యాయస్థానంలో లొంగిపోతున్నాడని సోషల్ మీడియాలో రకరకాల వదంతులు వ్యాపించాయి. దీంతో మీడియా సిబ్బంది అన్ని వైపులా పరుగులు పెట్టక తప్పలేదు. చివరికి శనివారం రాత్రి.. తన కుమారుడిని ఇద్దరు న్యాయవాదుల సమక్షంలో పోలీసులకు అప్పగించినట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ సోషల్ మీడి యా ద్వారా ప్రకటించగా మరోవైపు తామే స్వయంగా పట్టుకొని అరెస్టు చేశామంటూ సైబరాబాద్ పోలీసు కమిషనర్ రమేశ్ వెల్లడించడం ఈ హైడ్రామాకు కొసమెరుపు. కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో ఉన్న భగీరథ్ అమ్మమ్మ ఇంట్లో శనివారం కరీంనగర్ టూటౌన్ సీఐ సృజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు. భగీరథ్ కోసం ఇటు హైదరాబాద్, అటు కరీంనగర్‌లో తనిఖీలు చేపట్టిన పోలీసులు అందులో భాగంగా జ్యోతినగర్‌లోని అతడి అమ్మమ్మ ఇంటికి కూడా వచ్చారు. టూటౌన్ సీఐ సృజన్‌కుమార్ ఆధ్వర్యంలో 10 మంది పోలీసుల బృందం ఆ ఇంటిలోని అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కాగా, భగీరథ్ నానమ్మ శకుంతల రెండు రోజుల కింద గుండెపోటుకు గురికావడంతో ఆమెను మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. దీంతో కుటుంబమంతా హైదరాబాద్‌లోని దవాఖానలో ఉన్నారని ఆ ఇంటి వద్ద ఉన్న వ్యక్తులు పోలీసులకు వివరించారు.

## మళ్లీ పెట్రో వాత?

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఖర్చులను ఓఎంసీలే భరిస్తున్నందున ఈ త్రైమాసికంలో ఆ కంపెనీలు ఏకంగా ఏకంగా 570 నుంచి 580 మిలియన్ డాలర్ల (రూ.57,000–58,000 కోట్ల) నష్టాన్ని చవిచూడనున్నాయి. దీంతో ఈ వ్యాపారం నిలకడలేనిదిగా మారనున్నది.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ఠ దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించింది. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

## నేడు ఎప్‌సెట్ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేయనున్నారు. ఈ మేరకు టిజిఇఎపిసెట్ కన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్య కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, జెఎన్‌టియుహెచ్ వైస్ ఛాన్సలర్ టి.కిషన్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 4,5 తేదీలలో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి జరుగగా, ఇంజనీరింగ్ విభాగానికి ఈ నెల 9,10,11 తేదీలలో పరీక్షలు నిర్వహించారు. ఎప్‌సెట్ పరీక్షలకు ఈసారి మొత్తం 3,01,743 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 2,82,195 మంది హాజరయ్యారు. 93.52 శాతం హాజరు నమోదైంది. అందులో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి మొత్తం 90,977 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 84,954 మంది(93.38 శాతం) హాజరుకాగా, ఇంజనీరింగ్ విభాగానికి 2,10,766 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 1,97,241 మంది(93.58 శాతం) హాజరయ్యారు.

# బోగస్ ఓట్లకు చెక్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 16:

రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 3,39,24,664 ఓటర్లలో 2,18,39,741 మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందని(64.38%) రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) సీ సుదర్శన్‌రెడ్డి చెప్పారు. మిగిలిన ప్రక్రియను 'సర్' కార్యక్రమం ద్వారా పూర్తి చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒకరూ 'సర్'ను ఉపయోగించుకొని ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే 'సర్' లక్ష్యమని చెప్పారు. హైదరాబాద్ బీఆర్కేభవన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో 'సర్' ప్రక్రియ షెడ్యూల్, నిబంధనలను మీడియాకు వివరించారు. ఇంటింటి సర్వే కార్యక్రమం జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఉంటుందని చెప్పారు. సవరించిన ముసా యిదా ఓటర్ల జాబితా జూలై 31న ప్రచురిస్తామని, అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దాఖలుకు జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు సమయం ఉంటుందని తెలిపారు. నోటీసుల జారీ, విచారణ, పరిష్కారం జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఉం టుందని, తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 1న ప్రచురిస్తామని వివరించారు. బూత్‌స్థాయి అధికారులు(బీఎల్‌వో) ముందే కొంత సమాచా రంతో ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను ప్రతి ఇంటికీ పోయి అందిస్తారని, వాటిని పూరించడంలో సహాయం చేసి, తిరిగి సేకరిస్తారని చెప్పారు. 2011 జనాభా లెకల ప్రకారం తెలంగాణ జనాభా 3,50,03,674 ఉన్నదని తెలిపారు. ప్రతి ఓటరు ఇంటికి బీఎల్‌వోలు కనీసం మూడుసార్లు తప్పనిసరిగా వెళుతారని, ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపుకార్డుల్లో ఏదో ఒక కార్డు చూపించి ఓటు హక్కు ధ్రువీకరించుకోవాలని సూచించారు. ఓటర్లు తమ ఫారాలను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చని చెప్పారు. కొత్తగా ఓటరు గా నమోదు చేసుకోవాలనుకునే వారు డిక్లరే షన్‌తోపాటు ఫారమ్ 6ను బీఎల్వోలకు అందించా లని సూచించారు. 'సర్' ప్రక్రియపై ఏమైనా అను మానాలు ఉన్నా, సిబ్బందిపై ఫిర్యాదు చేయాలంటే, ఇతర సమాచారం కోసం టోల్‌ఫ్రీ ఓటరు హెల్ప్‌లైన్ నంబర్ 1950ను సంప్రదించాలని సీఈవో సుదర్శ న్‌రెడ్డి సూచించారు. వెబ్‌సైట్ నుంచి 'బుక్ ఏ కాల్ విత్ బీఎల్వో' సౌకర్యం, ECINET యాప్ కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు అందిన ప్రతిఒకరి పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చుతామని, ఫారాలు తిరిగి ఇవ్వనివారి జాబితాలను బూత్‌వారీగా ప్రదర్శిస్తామని వెల్లడించారు. గత సవరణల జాబితాతో లింక్ కానివారిని గుర్తించి ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు(ఈఆర్వో) నోటీసులు జారీ చేస్తారని, ఆ వివరాలను కూడా పబ్లిష్ చేస్తామని వివరించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు పుట్టిన తేదీ, పుట్టిన స్థలాన్ని ధ్రువీకరించేందుకు నిర్దేశిత పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 119 అసెంబ్లీ నియో జకవర్గాలు, 35,985 పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. ఇందులో 1,200 కంటే తకువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 28,653 కాగా, 1200 కంటే ఎకువ ఓటర్లు ఉన్న కేంద్రాలు 7,332 ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 'సర్' ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్టు వెల్లడించారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకు జిల్లా ఎన్నికల అధికారులు(డీఈవో), 119 నియోజకవర్గాలకుగాను ఓటర్ల నమోదు అధికారులు (ఈఆర్వో), సహాయ ఓటర్ల నమోదు అధికారులు (ఏఈఆర్వో) 867 మంది, బీఎల్‌వో సూపర్‌వైజర్లు 3,596 మంది, బూత్‌స్థాయి అధికారులు (బీఎల్‌వో) 35,985 మందిని నియమించినట్టు సీఈవో వివరించారు. సమావేశంలో అడిషనల్ సీఈవో డాక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

- నేపాలీ దంపతులతో పాటు మరొకిరి అరెస్ట్
- నిందితుల నుంచి నగదు, బంగారం స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డిసిపి సుమతి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే16:

సికింద్రాబాద్‌లోని జవహర్‌నగర్‌లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. వృద్ధ దంపతులను కట్టేసి ఇంట్లో చోరీ చేసిన నేపాలీ ముఠాలో కీలక నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నెల 12న జరిగిన చోరీలో నేపాలీ దంపతులు మమత, రమేశ్‌తోపాటు సబీనాను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి బంగారం, వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు. 8 మంది నేపాలీ ముఠా సభ్యులు చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు వివరాలను మల్కాజ్‌గిరి సీపీ సుమతి విడియాకు వెల్లడించారు. ఈ చోరీ కేసును 250కి పైగా సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషించడంతో లభించిన క్లూస్ ఆధారంగా 72 గంటల్లో ఈ కేసును ఛేదించినట్లు మల్కాజ్‌గిరి సీపీ సుమతి వెల్లడించారు. పక్కా ప్లాన్‌తో ఇంట్లోకి ప్రవేశించి చోరీకి తెగబడిన ఈ ముఠాలో నలుగురిని అరెస్టు చేశామని, మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. వినా అలియాస్ మమత పుట్టిన రోజు వేడుకల కోసం మిగతా వారు వచ్చారని యజమానులను నమ్మించి.. వృద్ధ దంపతులను కట్టేసి ఈ ముఠా చోరీకి పాల్పడిందని వివరించారు. ఇకపై ఇంటి యజమానులు ఎవరైనా పనిలో పెట్టుకొనేవారి వివరాలను తాము రూపొందించిన యాప్‌లో నిక్షిప్తం చేయాలని సుమతి సూచించారు. జవహర్‌నగర్‌లోని కౌకూర్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో విశ్రాంత ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) నివాసం ఉంటున్నారు. నమ్మకంగా పనికి కుదిరిన నేపాలీ దంపతులు పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటామని చెప్పారు. యజమాని ఇంట్లో చోరీ చేసేందుకే నేపాలీ వాళ్లను మమత, రమేశ్ రప్పించారు. అర్ధరాత్రి దాటాక ఇంటి యజమానులు మురళీధర్, విజయలక్ష్మి దంపతుల ను కట్టేసి చోరీకి పాల్పడ్డారు. దాదాపు 75 తులాల బంగారం, 20 కిలోల వెండి, రూ. 30వేల నగదు, 3 వేల డాలర్లతో నేపాలీ ముఠా పరారైంది.

## సిబిఎస్ఈలో త్రిభాషా విధానం

(మొదటి పేజీ తరువాయి)

విద్యాసంస్థలన్నింటికీ ఇది వర్తిస్తుంది. సవరించిన విధానం ప్రకారం ఈ సంవత్సరం జూలై 1 నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరంలో 9,10 విద్యార్థులు ఆర్1, ఆర్2, ఆర్3 భాషలు తప్పనిసరిగా ఉంటాయి. అందులో రెండు భారతీయ స్థానిక భాషలు తప్పనిసరి. విద్యార్థులు ఏదైనా విదేశీ భాషను అభ్యసించాలని కోరుకుంటే ఈ రెండు తప్పనిసరి భాషలు కాకుండా మూడో భాషగా దానిని చదవవచ్చు. ఈ భాషలు బోధించే అర్హులైన ఉపాధ్యాయులు లభించని పాఠశాలలు రిటైర్డ్ టీచర్ల నియామకం, క్వాలిఫైడ్ పీజీల నియామకం వంటివి చేపట్టడం ద్వారా ఆ లోటును భర్తీ చేసుకోవ చ్చునని తెలిపింది. కొత్త విధానం వల్ల మాతృభాష, జాతీయ, అంత ర్జాతీయ భాషలపై పట్టు సాధించేందుకు అవకాశం కలుగుతుందని వెల్లడించింది.

## బెంగాల్లో ఇక చట్టబద్ధమైన పాలన

- పోలీస్ సంక్షేమ బోర్డు రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- బెంగాల్ సిఎం సువేందు అధికారి వెల్లడి

కోల్‌కతా, మే16: పశ్చిమబెంగాల్ ను గత పాలకుల ఇష్టా నుసారం పాలించే వారని , ఇప్పుడు ఆ స్థానే చట్టబద్ధ పాలనను రా ష్ట్రంలో తీసుకు వచ్చామని ముఖ్యమంత్రి సువేందు అధికారి అన్నా రు. సీఎంగా పగ్గాలు చేపట్టిన తర్వాత దక్షిణ 24 పరగణాల జిల్లా లోని డైమండ్ హార్బర్‌లో తొలిసారి పోలీస్ అడ్మినిస్ట్రేషన్ విటింగ్‌లో శనివారంనాడు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ సంక్షేమ బోర్డును రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. పోలీసు సం క్షేమ బోర్డు ఒక రాజకీయ పార్టీకి 'బ్రాంచ్ ఆర్గనైజేషన'గా మారినం దునే దీనిని రద్దు చేస్తున్నామని తెలిపారు. 'ఒక మంచి ఉద్దేశంతో పోలీసు సంక్షేమ బోర్డు ఏర్పాటయింది. అయితే చివరికి అది పార్టీ అనుబంధ సంస్థగా మారిపోయింది. అది పోలీసు సంక్షేమానికి ఉప యోగపడిందా లేదా అనేది నాకు తెలియదు. కానీ, అక్రమపద్ధతిలో ఉద్యోగాల ఎక్స్‌టెన్స్‌కు మార్గంగా మారింది. కొందరు వ్యక్తిగతంగా లబ్ధిపొందారు. అందుకే ఆ బోర్డును ఇవాళ రద్దుచేస్తున్నాం' అని సువేందు చెప్పారు. పోలీసు సంస్కరణలకు అవసరమైన కొత్త విధివిధానాలను మడు నెలల్లో రూపొందించేందుకు చీఫ్ సెక్రటరీ సారథ్యంలో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. పోలీసులు వేధింపులకు పాల్పడితే సాధారణ పౌరుడు సైతం పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చని, చట్టం అందరికీ సమానమని సువేందు అన్నారు. ఈ'రిక్షాలు, అటోరిక్షా డ్రైవర్లు, హాకర్ల నుంచి ఒక వర్గం పోలీసులు కానీ, స్థానిక గ్రూపులు కానీ డబ్బులు వసూలు చేస్తుంటే ఎలాంటి పరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సుంకాల పేరుతో సొమ్ములు వసూలు చేయడం కానీ, రోడ్లపై వాహనాలు నిలిపివేయడం కానీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇదే సమయంలో విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఉన్న పోలీసు అధికారులపై దాడులు జరిగితే సహించేది లేదని, ఇందుకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి ఎవరు పాల్పడినా వారి వ్యక్తిగత సేవింగ్స్‌ను నష్టపరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## ఇద్దరు వృద్ధ మహిళల హత్య

రంగారెడ్డి, (వార్త వేది సూర్య)-మే16:

మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇద్దరు మహిళలను గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా హత్య చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యకు గురైన వారి మృతదేహాలను పరిశీలించారు. అయితే, మృతులను తాండూరులో అదృశ్యమైన ఇద్దరు వృద్ధులుగా పోలీసులు గుర్తించారు. వీరి వయసు దాదాపు 60 సంవత్సరాలు ఉంటుందని భావిస్తున్నారు. బాధితులను వికారాబాద్ నుంచి తీసుకొచ్చి ఫామ్‌హౌస్‌లో హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ్గనాన్స్ డబ్బుల విషయంలోనే వీరి హత్య జరిగినట్లు భావిస్తున్నారు. డబ్బు ఇస్తామని పిలిచి అత్యంత దారుణంగా హత్య చేసినట్లు తెలుస్తోంది.

### ప్రేమను నిరాకరించిందని..

## యువతి గొంతు కోసి హత్య

జడ్చర్ల, (వార్త వేదిక సూర్య)-మే 16:

తన ప్రేమను నిరాకరించిందనే కక్షతో ఓ ప్రేమోన్మాది నడిరోడ్డుపై యువతి గొంతు కోసి కిరాతకంగా హత్య చేశాడు. ఈ దారుణ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మునిసిపాలిటీలోని నిమ్మబావిగడ్డ వద్ద శనివారం జరిగింది. నిమ్మబావిగడ్డ ప్రాంతానికి చెందిన వైష్ణవి(24) జడ్చర్ల మండలం పోలేపల్లి సమీపంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో రిసెప్షనిస్టగా పనిచేస్తోంది. సోషల్ మీడియా ద్వారా ఆమెకు హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడితో రెండేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. ఈ క్రమం లో తనను ప్రేమించి, పెళ్లి చేసుకోవాలంటూ ఆ యువకుడు కొంతకాలంగా ఆమెపై ఒత్తిడి తెస్తున్నాడు. అతడి ప్రవర్తన నచ్చని వైష్ణవి సదరు యువకుడిని దూరం పెట్టింది. దీంతో అతడు యువతిపై కక్ష పెంచుకున్నాడు. శనివారం సాయంత్రం వైష్ణవి విధులు ముగించుకుని బస్సు దిగి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, నిమ్మబావిగడ్డ వద్ద పొంచి ఉన్న యువకుడు ఆమెను అడ్డుకున్నాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరగ్గా, తీవ్ర ఆగ్రహంతో నిందితుడు తన వెంట తెచ్చుకున్న కత్తితో వైష్ణవి గొంతు కోశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది. అనంతరం అక్కడి నుంచి పారిపోవడానికి యత్నించగా, స్థానికులు వెంటపడి అతన్ని చితకబాదారు. పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు సీఐ కమలాకర్ తెలిపారు.

## వెండి దిగుమతులపై ఆంక్షలు

- ఆదేశాలు జారీ చేసిన కేంద్రం

న్యూఢిల్లీ, మే16: పశ్చిమాసియాలో సంక్షోభం వేళ ఇటీవల బంగారం, వెండి దిగుమతులపై సుంకాన్ని పెంచిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా మరిన్ని చర్యలు తీసు కుంది. వెండి దిగుమతులపై ఆంక్షలు విధించింది. స్వేచ్ఛా విధానం నుంచి పరిమిత విధానానికి సవరించింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని విదేశీ వాణిజ్య విభాగ డైరెక్టరేట్ జనరల్ ఓ నోటిఫికేషన్‌లో తెలిపింది. ఆంక్షల విభాగంలో ఉండే వస్తువులను దిగుమతి చేసుకోవాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. విదేశీ మారకపు ద్రవ్యాన్ని జాగ్రత్తగా వాడుకునేందుకు వీలుగా బంగారం కొనడాన్ని ఏడాదిపాటు ఆపేయాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్ర మంలోనే బంగారం, వెండి దిగుమతులను నియంత్రిం చేందుకు చర్యలు చేపట్టిన ప్ర భుత్వం.. ఈ రెండు లోహాల దిగుమతులపై సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. తాజాగా వెండి దిగుమతిపై ఆంక్షలు విధించడం గమనార్హం.

### 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'

## 18 నుండి 23 వరకు క్రీడా పర్యాటక వారోత్సవాలు

- జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలికాన్ఫరెన్స్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే16:

ప్రజా పాలన ' ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మే 18 నుండి 23 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై స్పెషల్ సిఎస్ లు జయేష్ రంజన్, వాణి ప్రసాద్ లతో కలసి శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, దేహదారుఢ్యం, సామాజిక చైతన్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఈ కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కల్పించాలని, పర్యాటక ప్రాంతాలను ప్రజలు సందర్శించేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈనెల 18న నిర్వహించే 'ఫిట్' తెలంగాణా థీమ్ తో రాష్ట్ర , జిల్లా కేంద్రాలలో 5ఐ రన్, అదేవిధంగా అన్ని మండల కేంద్రాలలో వ్యాకథాన్, యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని, దీనిలో భాగంగా ఈ వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా జిల్లాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై కూడా జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ జాప్యం లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

## నీట్ పేపర్ లీక్ కేసు.. మహిళా లెక్చరర్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

కమిటీలో ఉన్న ఈ మహిళ నీట్ పేపర్ లీకేజ్‌లో కీలక పాత్ర వహించినట్లు వెల్లడైంది. ఒక్కరోజు క్రితం ఈ ఉదంతంలో అరెస్టు అయిన పుణేకు చెందిన కెమిస్ట్రి ప్రొఫెసర్ పివి కులకర్ణి ఇంటరాగేషన్ క్రమంలో ఈమహిళా లెక్చరర్ పాత్ర వెలుగులోకి వచ్చింది. నీట్ కేసులో కులకర్ణి అత్యంత ప్రధాన సూత్రధారిగా నిర్ధారణ అయింది. అయితే ఈ స్థాయిలోనే ఇప్పుడు పట్టుబడ్డ మహిళా లెక్చరర్ పాత్ర కూడా ఉందని తెలిసిందని అధికార వర్గాలు తెలిపాయి. బాటనీ , జువాలజీ ఇతర కీలక సబ్జెక్టులలో ప్రశ్నాపత్రాల తయారీ కమిటీలో తనకున్న కీలక పాత్రను ఆధారంగా చేసుకుని ఆమె ప్రశ్నాపత్రాలతో వ్యాపారానికి దిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ముందుగానే తనకు ప్రశ్నాపత్రాల గురించి తెలియగానే ఈ లెక్చరర్ పరీక్షకు నెల రోజుల ముందుగానే పుణెకు చెందిన మనీషావాంగ్మేరే ద్వారా నీట్ పరీక్ష రాసే అభ్యర్థులను ఎంచుకుని , వారికి ప్రత్యేక కోచింగ్ ఇచ్చినట్లు విచారణలో గుర్తించారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు కనుగొన్నారు. ప్రశ్నాపత్రాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించే వారే నీట్ లీక్‌లో కంచె చేను మేసిన విధంగా వ్యవహరించినట్లు నిర్ధారణ అయింది. ప్రశ్నాపత్రాల కూర్పు కమిటీలోని వారు నిర్వహించే ప్రత్యేక కోచింగ్ క్లాసులకు విద్యార్థులు పోటీపడి మరీ లక్షల రూపాయిలు చెల్లించి హాజరయినట్లు తేలింది, నెలరోజులు కూడా లేని క్లాసుకు హాజరుకావడం, అక్కడ రాయించే ప్రశ్నలను బట్టీ పట్టి పరీక్షలకు వెళ్లడం ఈ మొత్తం వ్యవహారంలో అంతర్గత వ్యాపారంగా మారింది. సిబిఐ పుణేలో ముందుగా అరెస్టు చేసిన వాంగ్మేర్ గట్టి విచారణ క్రమంలో కులకర్ణి, తరువాత మంధరే తెరవెనుక పాత్ర వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకూ నీట్ యుజి వ్యవహారంలో సిబిఐ మొత్తం తొమ్మండుగురును అరెస్టు చేసింది. దేశవ్యాప్తంగా ఈ నీట్ అక్రమాల నెట్ వర్క్ విస్తరించుకుని ఉందని వెల్లడవుతోంది. అయితే ఇంతకు ముందటి లాగా ఈసారి ప్రశ్నాపత్రాలను ముందుగా లీక్ చేయడం కాకుండా , ఇప్పుడు ఏకంగా ప్రశ్నాపత్రాలను రూపొందించే వారే కొందరికి ప్రత్యేక క్లాసులు తీసుకుని , రాబోయే ప్రశ్నలను వెల్లడించి తమ ఏజెంట్ల ద్వారా సొమ్ము చేసుకున్నట్లు గుర్తించారు. అయితే ఈ తెలివిమీరిన ఏజెంట్లు ఈ ప్రశ్నలను పత్రాలుగా రూపొందించి నీట్ అక్రమానికి పాల్పడినట్లు ఇప్పుడు సిబిఐ దర్యాప్తు క్రమంలో తేటతెల్లం అయింది. అరెస్టు అయిన ప్రొఫెసర్ కులకర్ణి, లెక్చరర్ మంధరేలను పదిరోజుల కస్టడీకి పంపించినట్లు వెల్లడైంది.

## ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

- మోడీని డిమాండ్ చేసిన రాహుల్

న్యూఢిల్లీ, మే16: సంచలనం సృష్టించిన 'నీట' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ'కమ్'ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు. ఆరఎసఎస్, బీజేపీ, యనివర్శిటీ అధికారుల కుమ్మక్కు కావడం వల్లే విద్యావ్యవస్థకు తీవ్రనష్టం జరిగిందని ఆరోపించారు. ప్రతిభ ఆధారంగా కాకుండా సైద్ధాంతిక అనుబంధాల ఆధారంగానే వైస్ ఛాన్సలర్ల నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. వైస్ ఛాన్సలర్ కావడానికి ఎలాంటి సబ్జెక్ట్ నాలెడ్జ్ అవసరం లేదని, ఆరఎసఎస్‌కు చెందిన వారైతే చాలని, ఈ విషయం యావద్దేశానికి తెలుసునని అన్నారు. ఆరఎసఎస్ ఐడియాలజీ లేకుంటే ఎప్పటికీ వైస్ ఛాన్సలర్లు కాలేరని అన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని లెక్కలు చెప్పారు. పేపర్ లీకేజీలకు బాధ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని మరోసారి డిమాండ్ చేశారు.

# విద్యార్థులు చదువుతో పాటు, కలలు, చేతివృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్



నల్లగొండ బ్యూరో, మే 16 (వార్తా వేదిక సూర్య )

విద్యార్థులు చదువుతో పాటు, కలలు, చేతివృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ చెప్పారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల ను పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్, క్రాఫ్ట్ ,కల్చర్ పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, విద్యకు సంబంధించి అనేక పథకాలను తీసుకు వస్తున్నదని, విద్యార్థులకు యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, డైట్ చార్జీలు, మెనూను పెంచడం జరిగిందని, అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కామన్ మేనూను తీసుకురావచ్చి విద్యార్థుల పౌష్టికాహారాన్ని పెంపొందించేందుకు దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఇటీవల ప్రభుత్వం కొత్త పథకాలను ప్రకటించిందని, వచ్చే విద్యా సంవత్సరం జూన్ లో ప్రారంభమైన తర్వాత పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నట్లు ప్రకటించిందని చెప్పారు .అంతేకాక ప్రతి నియోజకవర్గంలో ఒకే చోట 2500 మంది విద్యార్థులు చదువుకునే విధంగా 200 కోట్ల రూపాయలు వెచ్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, ఈ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు చదువుకోవచ్చని, చదువుతోపాటు, క్రీడలు, ఇతర అన్ని రకాల నైపుణ్యాలు అభివృద్ధి పరుచుకునేందుకు ఈ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులను పాఠశాలలకు తీసుకువెళ్లే ముందు తల్లిదండ్రులతో పాటు, పిల్లలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే పాఠశాల యాజమాన్యాలు స్కూల్ జోన్లను ఏర్పాటు చేసి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రాష్ట్రప్రభుత్వం రోడ్డు భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై పిల్లలకు అలవాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్గొండ జిల్లాలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా జిల్లాకు సంబంధించిన విద్యార్థులు వివిధ రకాల హోదాలలో ఉండటం గమనించాలని ,ఈ గొప్పతనం తల్లులకు దక్కుతుందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# 3 గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

### చివరి గింజ వరకు ధాన్యం కొంటాం: రైతులకు భరోసా ఇచ్చిన ప్రభుత్వ విప్



నల్గొండ టౌన్ మే 16 (వాళ్ల వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం తాటికల్, మంగళ్ పల్లి మరియు కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తరలింపు పరిస్థితులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రాల వద్ద ఉన్న రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే భరోసా: "రైతులు ఎవరూ అధైర్యపడవద్దు. ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుంది. ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోంది. 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలపై విమర్శ: "కొన్ని ప్రతిపక్ష పార్టీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జూన్ నెల వరకు కూడా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించలేదు. కానీ మా ప్రభుత్వం రైతు పక్షాన నిలబడి పనిచేస్తోంది" అని అన్నారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు హెచ్చరిక: "రైతుల వద్ద నుంచి ఎవరూ డబ్బులు తీసుకోవద్దు. దళారుల ప్రమేయం ఉండకూడదు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే నా దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావాలి" అని సూచించారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దళితుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రూరల్ ఎస్సై, నలుగురు కానిస్టేబుళ్లను వెంటనే సస్పెండ్ చేయాలి

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఎమ్మార్పీఎస్, ఎరుకల సంఘం నాయకుల డిమాండ్.

నల్లగొండ బ్యూరో, మే 16 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండ మండలం కుదవన్‌పూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి శంకర్ (45), ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని దొంగతనం కేసు పేరుతో పోలీస్ స్టేషన్ కు పిలిపించి రూరల్ ఎస్సై సైదాబాబు మరియు నలుగురు కానిస్టేబుళ్లు విచక్షణారహితంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించి తీవ్రంగా హింసించడం అమానుషమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఎమ్మార్పీఎస్--ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి భిక్షమయ్య, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహాలు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు కొత్తపల్లి శంకర్‌ను కలిసి పరామర్శించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. గ్రామానికి చెందిన ఎన్ని జాన్‌రెడ్డి ఇంట్లో బంగారం పోయిందనే అనుమానంతో ఈ నెల 9వ తేదీన జరిగిన ఘటనపై, 15వ తేదీన శంకర్‌ను విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించారని తెలిపారు. అయితే వాస్తవాలు తెలుసుకోకుండా పోలీసులు విచక్షణ కోల్పోయి బట్టలు ఊడదీసి దారుణంగా కొట్టడంతో పాటు బూతు మాటలు మాట్లాడుతూ కులం పేరుతో దూషించారని ఆరోపించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శంకర్ ప్రస్తుతం నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ఒక వ్యక్తిని అనుమానితుడిగా పిలిచి విచారణ చేయడం వరకు పోలీసులకు అధికారాలు ఉన్నప్పటికీ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని థర్డ్ డిగ్రీ ప్రయోగించడం మానవ హక్కుల ఉల్లంఘనతో పాటు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఇటీవల కాలంలో పోలీసుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని, ముఖ్యంగా పేదలు, దళితులపై అణచివేత ధోరణి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితుడిపై దాడికి పాల్పడిన రూరల్ ఎస్సై సైదాబాబు మరియు సంబంధిత నలుగురు కానిస్టేబుళ్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం ముట్టడి కార్యక్రమం కూడా నిర్వహిస్తామని ప్రకటించారు.

# పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్యులపై భారాన్ని మోపి నడ్డి విరుస్తున్న కేంద్ర బీజేపీ సర్కార్



## పల్లా దేవేందర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

దేవరకొండ మే 16 (వార్త వేదిక సూర్య ):-

శనివారం నాడు సిపిఐ దేవరకొండ మండల సమితి ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ పల్లా పర్వత్ రెడ్డి భవన్ నుండి ఐబీ, కోర్ట్, బస్ స్టాడ్ వరుకు ఆటో కు తాళ్లుకట్టి లాగి నిరసన ర్యాలీతో వెళ్లి 167 జాతీయ రహదారిపైన ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పెట్రోల్ డీజిల్ పై విపరీతంగా ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రతి ఎన్నికల సందర్భంగా మేము పెట్రోల్ డీజిల్ పై ఎటువంటి ధరలు పెంచమని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మిస్తూ ఎన్నికలు అయిపోయిన వెంటనే రేట్లు పెంచుతూ మోసం చేస్తున్నారు.

ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి జూలూరి వెంకట్రాములు నీలా వెంకటయ్య ఎండి మైనొద్దీన్ గంగిడి రాంరెడ్డి కిన్నెరా యాదయ్య మహిళ సమాఖ్య డివిజన్ అధ్యక్షురాలు లింగంపల్లి అనిత శాఖ కార్యదర్శులు మండల కౌన్సిల్ సభ్యులు జూలూరి జ్యోతిబస్ తోటపల్లి నగేష్, జక్క మాధవరెడ్డి అలామోని మల్లయ్య కిన్నెరా భారీములు బొడ్డుపల్లి అంజయ్య, సంకెపల్లి మోహన్ రెడ్డి మావిళ్ల వెంకటయ్య,గంగలి పర్వతాలు ఏషామోని మల్లేష్ ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్ నాయకులు జక్క కృష్ణారెడ్డి ముదిగొండ సైదులు నాంపల్లి రాజమల్లయ్య రేణిగుంట శ్రీనివాస్ ఎండి జాకీర్ పి యాదగిరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి

### సిపిఐ మండల కార్యదర్శి బిమనపల్లి రమేష్

గట్టుప్పల.మే 16.వార్త వేదిక సూర్య:

పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ పాల్గొని వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ధరలను పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. పేదవాడు తినే తిండిపై కూడా నిత్యవసర వస్తువులపై జీఎస్టి విధించి తిండిపై కూడా ఆంక్షలు విధించి పేదల నోటికాటి ముద్దను కొల్లగొడుతున్నారని వెంటనే పెంచిన గ్యాస్ పెట్రోల్ నిత్యావసర ధరలను తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు రాపోలు సత్తయ్య, ఐతరాజు లక్ష్మయ్య, కారింగు శ్రీను, దుబ్బాక రాములు , కట్ట చెన్నయ్య, బాలేం లింగయ్య, సుధాకర్ రెడ్డి, కొండపల్లి ముత్యాలు, పార్టీ నాయకులు శాఖ కార్య దర్శిలు పాల్గొన్నారు.

# ఇంధన ధరల పెంపును ఉపసంహరించుకోవాలి : సీపీఎం

నల్లగొండ బ్యూరో, మే 16 (వార్తా వేదిక సూర్య )




పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరలను కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) నల్లగొండ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ. 3, సీఎన్‌జీపై కిలోకు రూ. 2 చొప్పున పెంచడం వల్ల, ఇప్పటికే ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, స్తంభించిపోయిన వేతనాలు, తీవ్రమవుతున్న ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతున్న శ్రామిక ప్రజలపై మరిన్ని భారాలు పడతాయనిఅన్నారు. పెరుగుతున్న ప్రపంచ ముడి చమురు ధరల కారణంగా తాము "అండర్-రికవరీలను" ఎదుర్కొంటున్నామని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓ.ఎం.సి లు) ఇస్తున్న సమర్థన ఆమోదయోగ్యం కానిది మరియు తప్పుదోవ పట్టించేది గా ఉన్నదని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచ ముడి చమురు ధరలు అదుపులో లేదా తక్కువగా ఉన్నప్పుడు, అవే చమురు కంపెనీలు భారీ లాభాలను ఆర్జించాయి.'అండర్-రికవరీ' అనే పదమే ఒక తప్పుడు పదం. ఇది ఓ.ఎం.సి లకు సంభవించిన నిజమైన నష్టాలను సూచించదు. బదులుగా, ఇంధన ధరలను మరింత పెరగనిచ్చి ఉంటే వారు ఆర్జించి ఉండే అధిక లాభాలకు మరియు ప్రస్తుత రాబడులకు మధ్య ఉన్న ఒక ఊహాజనిత లోటును ఇది సూచిస్తుంది.మోదీ ప్రభుత్వం కూడా ఆ ప్రయోజనాలను ప్రజలకు పంచకుండా భారీగా ఆదాయాన్ని ఆర్జించింది. నేడు, అంతర్జాతీయ ధరలు హెచ్చుతగ్గులకు లోనైనప్పుడు, ఆ భారాన్ని తక్షణమే సామాన్య ప్రజల భుజాలపైకి నెట్టాలని చూస్తున్నారు.రవాణా ఖర్చుపై ప్రతికూల ప్రభావం చూపడమే కాకుండా, నిత్యావసర వస్తువులు, వ్యవసాయ ఉత్పాదకాలు మరియు ప్రాథమిక సేవల ధరల పెరుగుదలతో సహా ఆర్థిక వ్యవస్థ అంతటా ఇవి గొలుసుకట్టు ప్రభావాన్ని ప్రేరేపించడం ఖాయం. సీఎన్‌జీ ధరల పెంపు ఆటో డ్రైవర్లు, రవాణా కార్మికులు మరియు సరసమైన ప్రజా, భాగస్వామ్య రవాణాపై ఆధారపడిన లక్షలాది మందిని నేరుగా ప్రభావితం చేస్తుంది. ఎన్నికల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఈ ప్రకటనను ఆలస్యం చేసిందని నొక్కి చెప్పాల్సిన అవసరం ఉంది.పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును తక్షణమే వెనక్కి తీసుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ పెంపును ఉపసంహరించుకోవాలని ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

# రూ. 1,000 కోట్ల మైక్రో ఫైనాన్స్ కుంభకోణంపై సీఐడీ విచారణకు ఆదేశం



### పిటిషన్‌పై తెలంగాణ పోలీస్ శాఖ తక్షణ చర్యలు

### యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని సీఐడీ కి డీజీపీ ఆదేశం

### బాధితులకు అండగా నిలిచిన పోరాటానికి తొలి విజయం

దేవరకొండ మే 16 ( వార్తా వేదిక సూర్య):-

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రూ. 1,000 కోట్ల భారీ మైక్రో ఫైనాన్స్ (మల్టీపర్పస్ నెట్‌వర్క్ మార్కెటింగ్ చైన్ సిస్టమ్) కుంభకోణంపై విచారణ వేగవంతమైంది. ఈ ఉమ్మడి స్కామ్‌లో నష్టపోయిన నిరుపేద గిరిజన, దళిత, వెనుకబడిన వర్గాల బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (=౫×ూూ) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కె. బాబురామ్ నాయక్ నేతృత్వంలోని బృందం ఇటీవల రాష్ట్ర డీజీపీ గారిని కలిసి సమర్పించిన వినతిపత్రంపై పోలీస్ శాఖ అత్యంత వేగంగా స్పందించింది.

బాబురామ్ నాయక్ గారు సమర్పించిన ఫిర్యాదును (గ్రావిఊఅశీఅ ×ఋ: ఋ౯ూ/జూూ=ఋ/130526/05518) తీవ్రంగా పరిగణించిన డీజీపీ కార్యాలయం, ఈ కేసును లోతైన మరియు సమగ్ర దర్యాప్తు కోసం సీఐడీ (జ×ఋ) విభాగానికి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై తక్షణమే నివేదిక (ూవ్షిఱశీఅ ఖఎవఅ =వజూశీత్) సమర్పించాల్సిందిగా సీఐడీ అధికారులను ఆదేశించింది. గతంలో ఇచ్చిన పిటిషన్‌ను సైతం ఇప్పటికే ఎంక్వైరీ ఆఫీసర్‌కు కేటాయించి పోలీస్ శాఖ అంతర్గత విచారణ జరుపుతోంది.

ఆస్తుల జప్తు, బాధితులకు రక్షణే ధ్యేయం:

నిందితుల ఆస్తులను వెంటనే అటాచ్ చేసి, ఆ సొమ్మును బాధితులకు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఈ కేసులో కీలక సాక్షిగా ఉన్న రామవత్ రమేష్‌తో పాటు ఇతర బాధితులకు పోలీస్ రక్షణ కల్పించాలని కె. బాబురామ్ నాయక్ గారు డీజీపీ గారిని కోరారు. ఈ అంశాలపై డీజీపీ గారు సానుకూలంగా స్పందిస్తూ కేసును సీఐడీకి అప్పగించడంతో బాధితుల్లో కొత్త ఆశలు చిగురించాయి.

బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు వదిలేదే లేదు: కె. బాబురామ్ నాయక్ఈ సందర్భంగా =౫×ూూ జాతీయ అధ్యక్షులు కె. బాబురామ్ నాయక్ గారు మాట్లాడుతూ... "రూ. 1,000 కోట్ల పేదల రక్తాన్ని తాగిన ఈ మైక్రో ఫైనాన్స్ తిమింగలాల అక్రమాలను వెలికితీసేందుకు డీజీపీ గారు స్పందించి కేసును సీఐడీకి అప్పగించడం అభినందనీయం. ఇది బాధితుల పక్షాన ర్తిస్ చేస్తున్న పోరాటానికి దక్కిన తొలి విజయం. సీఐడీ విచారణ ద్వారా నిందితుల ముసుగులు తొలగిపోవడం ఖాయం. బాధితులకు పైసా పైసా దక్కే వరకు మా సొసైటీ పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న =౫×ూూ స్టేట్ లీగల్ సెల్ ప్రతినిధి ఎం రమేష్ చౌహాన్ , బాధిత ప్రతినిధులు రామావత్ రమేష్,ఎం. రామకోటి, ఆర్. హనుమా తదితరులు పోలీస్ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతించారు



# తోటి మిత్రుడికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న డ్రైవర్లు

దేవరకొండ మే 16 (వార్తా వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన రమావత్ రవి అనే డ్రైవర్ గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. రెండు రోజుల క్రితం అతడికి నల్గొండ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ చేసి స్టంట్ లు వేశారు. విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి, దేవరకొండ ప్రైవేట్ యూనియన్ ఓనర్లు, డ్రైవర్లు 70 వేల రూపాయల పోగు చేసి రవి కుటుంబ సభ్యులకు అందజేశారు. తోటి మిత్రుడు ఆపదలో ఉంటే తోడుగా మేమున్నామంటూ ఆర్థికంగా, మానసికంగా భరోసానివ్వడం గర్వించదగ్గ విషయమని పలువురు యూనియన్ సభ్యులను మెచ్చుకున్నారు. తమ తోటి మిత్రుడికి మేమున్నామనే ధైర్యం ఆ కుటుంబానికి ఇవ్వడం మా బాధ్యత అని యూనియన్ సభ్యులు పేర్కొన్నారు. ఇలా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని మానవత్వంతో ఆదుకుంటే వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొన్ని యూనియన్లు సంఘాలు ముందుకు వస్తాయని పలువురు స్వచ్ఛంద సంస్థల వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

# ప్రతిరోజు మజ్జిగ పంపిణీ అభినందనీయం : దార్ల భాస్కర్

దేవరకొండ మే 16 (వార్తా వేదిక సూర్య):-



కే ఎం పీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని సోలిడార్ తెలంగాణ బదిరుల పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన వంద కేజీల పెరుగును శనివారం చలివేంద్రానికి అందించి బాటసారుల దాహార్తిని తీర్చి మానవత్వాన్ని చాటుకున్నారు. మండుతున్న ఎండలకు ప్రజలు అల్లాడిపోతున్నారని ఇలాంటి సమయంలో మంచినీళ్లు దొరకడమే కష్టమని అలాంటిదే దాతల సహకారంతో హాండ్స్ నిర్వాహకులు ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కేయంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు దార్ల భాస్కర్ ను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి,బొడ్డుపల్లి మల్లికార్జున్, పొగాకు మల్లేష్ యాదవ్, ఆడెపు శోభన్ తదితరులు ఉన్నారు

# దేవాలయం వెనుక రిటర్నింగ్ వాల్ నిర్మించాలి

### కమిషనర్‌కు మార్కండేయ నగర్ వాసుల వినతి

### - నర్సాబాయి కుంట అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు: జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు నర్సాబాయి కుంట అభివృద్ధి

మైలర్ దేవ్ పల్లి, మే 16 ( వార్త వేదిక సూర్య ) :




అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మార్కండేయ నగర్ సంస్థ ప్రతినిధులు శనివారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్కండేయ నగర్ -- బాబుల్ రెడ్డి నగర్ బస్తీల మధ్య ఉన్న నర్సాబాయి కుంట అభివృద్ధి, స్థానికంగా ఉన్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వీరాంజ నేయస్వామి దేవాలయం వెనుక వైపు రిటర్నింగ్ వాల్ నిర్మించాలని కోరుతూ ఆయనకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ నర్సాబాయి కుంట అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించినట్లు గుర్తు చేశారు. కుంట వద్ద రిటర్నింగ్ వాల్ నిర్మాణంతో పాటు, అక్కడ పార్కును అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే ఆదేశించారని తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో తానే స్వయంగా వివిధ విభాగాల అధికారులతో కలిసి నర్సాబాయి కుంట ప్రాంతాన్ని సందర్శిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చర్యలు చేపడతామన్నారు. ఇందుకు అవసరమైన ప్రభుత్వ నిధుల మంజూరుకు కూడా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్థానికులకు భరోసా ఇచ్చారు.మార్కండేయ నగర్ బస్తీకి చెందిన సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షుడు పి. సూర్యనారాయణ ఆధ్వర్యంలో స్థానికులు కమిషనర్‌ను కలిసి ఇక్కడి సమస్యలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి పొదుపు సంఘం సలహాదారులు ఏరువ సత్యనారాయణ, గద్దె యాదగిరి, ప్రధాన కార్యదర్శి కోట శ్యాం కుమార్, ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, సంయుక్త కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, కోశాధికారి కోట పవన్ కుమార్, పాలకవర్గ సభ్యులు గంజి నరేష్, భూసం బానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఉపసంహరించుకోవాలి




## మాయ కృష్ణ

యాదాద్రి భువనగిరి మే 16 వార్తా వేదిక సూర్య

పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఉపసంహరించుకోవాలి జీఎస్టీ పరిధిలోకి తేవాలి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఉపసర్వించుకోవాలి జీఎస్టీ పరిధిలోకి తేవాలని సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రైతు బజార్ వద్ద కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇప్పటికే యుద్ధం పేరుతో నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగినవి సామాన్యులు ఉద్యోగస్తులు పేదలు కేంద్ర ప్రభుత్వము ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తూ ఉన్నది ధరలు అనుకూలంగా రోజువారి కూలీలు జీతాలు పెరగడం లేదు అదేవిధంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో మరింత ధరలు పెరిగే అవకాశాలు ఉన్నందున వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ ఎం పట్టణ కమిటీ డిమాండ్ చేస్తుంది ఎన్నికలు ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగి పది రోజులలో ధరలు పెంచడం ప్రజల్ని మభ్య పెట్టడమే తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదు పెంచిన ధరలు ఉపసంహరించుకోకుంటే దేశవ్యాప్త పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐఎం కార్యవర్గ సభ్యులు బందల ఎల్లయ్య వనం రాజు కమిటీ సభ్యులు వల్లాస్ అంజయ్య చింతల శివ ఈర్ల రాహుల్ జూకంటి పావుల్ జగ్గులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం తూకంలో జరిగే దోపిడిని అరికట్టాలి



## బూర్గు కృష్ణారెడ్డి రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

చౌటుప్పల్ మే 16 వార్తలు వేదిక సూర్య

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనుగోలు తూకంలోజరిగే దోపిడీని అరికట్టాలని, శనివారం రైతు సంఘం నాయకులు, రైతులు, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అష్ట ,కష్టాలు, పడి పండించినటువంటి పంటను మార్కెట్కు తీసుకువస్తే రైతులను తూకం వేసేటప్పుడు మోసం చేస్తున్నారని, రైతులు, ధర్నా నిర్వహించి ధాన్యం జోకే కాంటాలను పట్టుకుని ఒక్క లారీ లోనే 3 క్వింటాళ్ల 70 కిలోల ధాన్యం తూకంలో తేడా వచ్చిందని నిలదీయడం జరిగింది. రైతులు మార్కెట్ యార్డులో నిరసన కార్యక్రమం నిర్వహిస్తే తాసిల్దార్, ప్రభుత్వ అధికారులు, వచ్చి తూకంలో జరిగే తేడాను సరి చేయడం జరిగింది. ఏ సమయంలో అకాల వర్షాలు వస్తాయో తెలియక, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెలలు గడుస్తున్న ధాన్యం తరలించడానికి అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. మిల్లర్ల సమన్వయంతో ధాన్యాన్ని త్వరగా తరలించే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, తూకంలో ఎటువంటి తేడా వచ్చిన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు చీర్క అలివేలు, బోరం నర్సిరెడ్డి, చీర్కా సంజీవరెడ్డి, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, కొండే శ్రీశైలం, బోయ యాదయ్య, పొట్ట శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# జయశంకర్ వర్సిటీ విత్తన వారోత్సవాలు ప్రారంభం

### - రైతులకు నాణ్యమైన విత్తనం -- పంటలకు బంగారు భవిష్యత్

### - మే 23 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా విత్తనోత్సవాలు

### -లక్షా యాభై వేల మంది రైతులకు లబ్ధి -- మే 18 నుంచే అడ్వాన్స్ బుకింగ్




మైలర్ దేవ్ పల్లి, మే 16 ( వార్త వేదిక సూర్య ) :

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ రైతాంగ అభివృద్ధికి మరో కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో నకిలీ విత్తనాల బెడద పెరుగు తున్న వేళ రైతులకు నమ్మకమైన, నాణ్యమైన విత్తనాలను అందించేందుకు విత్తన వారోత్స వాలు--2026"ను ఘనంగా నిర్వహించ నున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రకటించారు.తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 23 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 27 అమ్మక కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన ఫౌండేషన్ సీడ్స్ అందుబాటులో ఉంచనున్నారు. సుమారు 1,231 టన్నుల విత్తనాలను రైతులకు సరఫరా చేయడానికి యూనివర్సిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 1.50 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందనున్నారు.1979లో భారత ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ విత్తన పథకంలో భాగస్వామిగా ఉన్న జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం గత ఐదు దశాబ్దాలుగా రైతులకు నాణ్యమైన బ్రీడర్ సీడ్ మరియు ఫౌండేషన్ సీడ్‌ను అందిస్తూ విశ్వాసాన్ని సంపాదించింది. పరిశోధనా కేంద్రాలు, రైతు విజ్ఞాన కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాలలో శాస్త్రవేత్తల పర్యవేక్షణలో ఉత్పత్తి అయ్యే ఈ విత్తనాలు అధిక దిగుబడులు ఇవ్వడంలో ప్రత్యేక గుర్తింపు పొందాయి అన్నారు. ఈసారి రైతులకు వరి, కంది, పెసర, మినుము, మొక్కజొన్న, జొన్న, రాగి, నువ్వులు, సోయాబీన్, ఆముదం వంటి పంటల విత్తనాలు అందుబాటులో ఉంటాయి. తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్-15048), కునారం వరి-2, సిద్ధి, తెలంగాణ కంది-3, మధిర పెసర-1, డీహెచ్ఎమ్-206 మొక్కజొన్న వంటి ప్రజాదరణ పొందిన రకాల విత్తనాలకు అధిక ప్రాధాన్యత కల్పించారు.ప్రతి రైతుకు రెండు విత్తన కిట్లు మాత్రమే విక్రయించనున్నట్లు విశ్వవిద్యాలయం స్పష్టం చేసింది. విత్తన నిల్వలు పరిమితంగా ఉన్నందున రైతులు మే 18 నుంచి 22 వరకు ముందస్తు బుకింగ్ చేసుకోవాలని సూచించింది. ముందస్తు బుకింగ్ చేసిన రైతులకు ప్రాధాన్యతనిస్తూ మిగిలిన విత్తనాలను మే 23 నుంచి సాధారణ రైతులకు విక్రయించనున్నారు.నాణ్యమైన విత్తనం రైతుకు భరోసా... మంచి దిగుబడికి మొదటి అడుగు అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ విత్తనోత్సవాలు రాష్ట్ర రైతాంగానికి మేలు చేస్తాయని వ్యవ సాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నకిలీ విత్తనాల వల్ల నష్టపోయే పరిస్థితులు తగ్గి, గ్రామాలు విత్తన స్వయం సమృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ఈ కార్యక్రమం దోహదపడనుందన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలందించడం అభినందనీయం...

చౌటుప్పల్: వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు గ్రామానికి చెందిన పాపగళ్ళ బుచ్చయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా తమ కుమారులు గ్రామంలోనే ప్రజలకు ఉచిత సేవలు అందించడం అభినందనీయమని గ్రామ ఉపసర్పంచ్ గడ్డం సత్తయ్య అన్నారు . సోమవారం గ్రామంలోని చౌరస్తా వద్ద ప్రసిద్ధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి రాజు సౌజన్యంతో డాక్టర్ మహేష్ , డాక్టర్ నితిల్ , డాక్టర్ సింధుజ రెడ్డి , డాక్టర్ సోమ శేఖర్ , కంటి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పట్టణ కేంద్రాలలో అందించే వైద్యమును గ్రామ ప్రజల వద్దకు వచ్చి వైద్యం చేయడం చాలా గర్వించదగ్గ విషయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామంలోని ప్రజలకు మరిన్ని వైద్య సేవలు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెక్క ఉప్పలమ్మ , వార్డ్ నెంబర్ చింతకింద బుచ్చయ్య , ఓం ప్రకాష్ , చెక్క శివ , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బక్క మల్లయ్య , ప్రధాన కార్యదర్శి తిగుల్ల బాలరాజు ,పాపగళ్ళ మహేష్ , రాజశేఖర్ , చందు తదితరులు ఉన్నారు .

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వితరణ

చౌటుప్పల్ మే 16 వార్తా వేదిక సూర్య





చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో చౌటుప్పల్ మండల ఆర్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అమావాస్య సందర్భంగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచి కంటి భాస్కర్ గుప్తా విచ్చేసి తన చేతుల మీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా దానం అని అన్నారు చౌటుప్పల్ మండలం ఆర్య సంఘ సభ్యులనూ అభినందించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా తడకమళ్ళ శ్రీనివాస్ దాచేపల్లి శ్రీనివాస్ సూర్యనారాయణ దాచేపల్లి రాజు దాచేపల్లి విజయ్ గుండ్ల జనార్ధన్ ఈరెంటీ సీతారాములు నీళ్ల రమేష్ న సముద్రాల సత్యనారాయణ కటికం ప్రశాంత్ శివ ఫెర్టిలైజర్ శివ సూర్యనారాయణ శోభన్ బాబు గజ్జల భాస్కర్ తోటపల్లి సాయి సింగిడికొండ శీను దాచేపల్లి సుధాకర్త దితరులు పాల్గొన్నారు

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి : సిపిఐ

మైలర్ దేవ్ పల్లి,మే 16 ( వార్త వేదిక సూర్య ) :




నార్సింగిలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి ఎస్. మల్లేష్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకుండా ప్రజలపై భారీ భారం మోపుతున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుద లతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు, రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రవాణా ఛార్జీలు పెరగడంతో అన్ని రంగాలపై ప్రభావం పడుతోందన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రిం చాలని, ప్రజలపై భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ గండిపేట్ మండల కార్యవర్గ సభ్యులు ఎం. శంకరయ్య, అంజి, రమేష్, రవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో ప్రమాదం

### లిఫ్ట్ బ్యాలెన్స్ తప్పి నేతలకు గాయాలు
### యాదృచ్ఛికంగా జరిగిన సంఘటన.. ఎవరి ప్రమేయం లేదు
### క్షేమంగా ఉన్నాం: కుంభగల్ల ధన్రాజు, యాలాల కిరణ్ స్పష్టీకరణ





మైలర్ దేవ్ పల్లి, మే 16 ( వార్త వేదిక సూర్య ) :
ప్రజలకు రాజ్యాంగం కల్పించిన నీటి హక్కు సాధన కోసం తలపెట్టిన 'వాక్ ఫర్ వాటర్' సమీక్షా సమావే శంలో శనివారం ఒక ప్రమాదం చోటుచేసుకుంది. మణికొండ డాలర్ హిల్స్‌లో శుక్రవారం ఉదయం ఈ కార్యక్రమ ఏర్పాట్లపై ముందస్తు సమీక్ష నిర్వహించారు. సమావేశం ముగిసిన అనంతరం నాయకులు, నిర్వా హకులు దఫాలుగా లిఫ్ట్‌లో కిందకు దిగుతున్నారు. ఈ క్రమంలో మిగిలిన వారితో పాటు ప్రముఖ నాయకులు కుంభగల్ల ధన్రాజు, యాలాల కిరణ్‌లు కూడా లిఫ్ట్‌లోకి ఎక్కారు. అయితే, సామర్థ్యానికి మించి బరువు కావడం లేదా సాంకేతిక లోపం వల్ల అకస్మాత్తుగా లిఫ్ట్ బ్యాలెన్స్ తప్పి కిందకు దూసుకువెళ్లింది. ఈ దుర్ఘట నలో లిఫ్ట్‌లో ఉన్న వారికి కాలికి గాయాలయ్యాయి.

ఈ ప్రమాదంపై నాయకులు కుంభగల్ల ధన్రాజు, యాలాల కిరణ్‌లు అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇది పూర్తిగా యాదృచ్ఛికంగా జరిగిన సాంకేతిక లోపమేనని, ఇందులో ఎవరి ప్రమేయం లేదని వారు గంటాపథంగా స్పష్టం చేశారు. ప్రమాద సమయంలో లిఫ్ట్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రస్తుతం సంపూర్ణ ఆరోగ్యంతో, క్షేమంగా ఉన్నారని తెలిపారు. తమపై ఉన్న అభిమానంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఫోన్ల ద్వారా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ చిన్నపాటి ప్రమాదం వల్ల ఉద్యమ స్ఫూర్తి తగ్గలేదని, ప్రజా సంక్షేమం మరియు రాబోయే తరాల (పిల్లల) భవిష్యత్తు కోసం తలపెట్టిన 'వాక్ ఫర్ వాటర్' కార్యక్రమం యథాతథంగా కొనసాగుతుందని వారు ప్రకటించారు. మే 17 ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు నిర్వహించబోయే ఈ ప్రదర్శనలో నియోజ కవర్గ ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున, స్వచ్ఛందంగా పాల్గొని నీటి హక్కు పోరాటాన్ని విజయవంతం చేయాలని వారు వినమ్రపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.



## ఎండీఓ కార్యాలయంలో పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సన్మానం

మైలర్ దేవ్ పల్లి, మే 16 ( వార్త వేదిక సూర్య ) :
శంషాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శనివారం శంషాబాద్ ఎండీఓ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్య ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని పేర్కొంటూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలాధికారి మున్ని, మండల విద్యాధికారి రాములు నాయక్, కృష్ణారెడ్డిలతో కలిసి విద్యార్థులను సన్మానించారు. మండలంలో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన నర్కుడ పాఠశాల ఉపాధ్యాయులను కూడా ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కే చంద్రరెడ్డి, నీరటి రాజు ముదిరాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్ దవణాకర్ గౌడ్, సర్పంచులు బాలు, నరసింహ, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాక్ ఫర్ వాటర్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు : కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

మైలర్ దేవ్ పల్లి, మే 16 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తాగునీటి సమస్యపై బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. కిస్మత్‌పూర్ వివేకానంద విగ్రహం నుండి బండ్లగూడ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన పాదయాత్ర రాజకీయ లబ్ధి కోసమేనని ఆరోపించారు. నియోజకవర్గంపై అవగాహన లేని నాయకులు నాలుగేళ్లకు ఒకసారి ప్రజల్లోకి వచ్చి, ఇతర ప్రాంతాల పార్టీ నాయకులను తీసుకువచ్చి రోడ్‌షో నిర్వహించడం సరికాదన్నారు. పది రోజులకోసారి మాత్రమే నీటి సరఫరా జరుగుతోందని చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో మూడు రోజులకోసారి, పాత గ్రామాల్లో ప్రతిరోజూ నీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. పైపులు దెబ్బతినడం, వాల్వ్ మరమ్మతులు, మోటార్లు కాలిపోవడం లేదా విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే ఒకటి లేదా రెండు రోజుల ఆలస్యం జరుగుతుందని వివరించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిరంతరం హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుం టున్నారని చెప్పారు. నియోజకవర్గంలో నీటి సమస్య రాకుండా పదేళ్ల క్రితమే పోరాడి నీటిని తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. స్థానిక నాయకులు ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజాసేవ చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామ్‌దాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, మాజీ యూత్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జయంతి సందర్భంగా శ్రీ శనైశ్చర ఆలయంలో ప్రత్యేక పూజలు

మైలర్ దేవ్ పల్లి, మే 16 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ సమీపంలోని మదనపల్లిలో ఉన్న శ్రీ శనైశ్చర ఆలయంలో శని జయంతి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆలయాన్ని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శని జయంతి మరియు అమావాస్య ఒకే రోజు రావడంతో భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. భక్తులు స్వామివారికి తైలాభిషేకం నిర్వహించి, నువ్వుల దానం చేసి, నిమ్మకాయల మాలలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## త్రాగునీటి సమస్యపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తున్నాయి: నిరుడు శేఖర్ ముదిరాజ్

మైలర్ దేవ్ పల్లి, మే 16 (వార్త వేదిక సూర్య ) :
బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీలో "వాక్ ఫర్ వాటర్" పేరుతో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన కార్యక్రమంపై రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ తీవ్రంగా స్పందించారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం చూపడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పుకున్న నాయకులు, ఇప్పుడు అదే నీటి సమస్యపై రోడ్లెక్కి ధర్నాలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలు పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులు, ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత "వాక్ ఫర్ వాటర్" పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని శేఖర్ ముదిరాజ్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, వాటిని అమలు చేయకుండా ప్రజలను మభ్యపె డుతోందని విమర్శించారు. త్రాగునీరు, విద్యుత్, ఉపాధి, రైతుల సమస్యలు, మహిళల ఇబ్బందులు వంటి ప్రజా సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపిం చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ప్రజలను మోసం చేయడంలో పోటీ పడుతున్నాయని, ఒక పార్టీ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుంటే, మరో పార్టీ హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రజల సమస్యలపై నిజాయితీగా పోరాడుతూ శాశ్వత పరిష్కారాల కోసం భారతీయ జనతా పార్టీ పనిచేస్తోందని శేఖర్ ముదిరాజ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం దేశవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుంటే, రాష్ట్రంలో మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజా సమస్యలను రాజకీయాల కోసం వాడుకుంటున్నాయని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలే ఈ రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని, ప్రజల ఆశలు నెరవేర్చగలిగేది బీజేపీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.



## మైలార్‌దేవపల్లి డివిజన్ లక్ష్మీగూడలో స్మశాన వాటిక అభివృద్ధికి అధికారుల పరిశీలన

మైలర్ దేవ్ పల్లి,మే 16 ( వార్త వేదిక సూర్య ) :



లక్ష్మీగూడ పరిధిలోని స్మశాన వాటిక అభివృద్ధికి ముందడుగు పడింది. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం జీహెచ్ఎంసీ అధికారులు, మైలార్‌దేవపల్లి డివిజన్ అధ్యక్షులు ధనంజయ, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీగూడ స్మశాన వాటికను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్మశాన వాటికలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను, ఇబ్బందులను నాయకులు అధికారుల దృష్టికి తీసు కెళ్లారు. స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు, అభివృద్ధి పనుల నిమిత్తం ప్రణాళికలు సిద్ధం చేస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ధనంజయతో పాటు పార్టీ సీనియర్ నాయకులు టి. ప్రేమ్ గౌడ్, లక్ష్మారెడ్డి, రాజు ముదిరాజ్, జగదీష్, అనిల్ మరియు స్థానిక బస్తీవాసులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఎమ్మార్వో కార్యాలయంలో సార్ పై సమీక్ష సమావేశం



మైలర్ దేవ్ పల్లి, మే 16 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ ఎమ్మార్వో కార్యాలయంలో శనివారం సార్ పై కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో 2002 మరియు 2026 ఓటర్ జాబితాలకు సంబంధించిన మ్యాపింగ్ ప్రక్రియపై చర్చించారు. ప్రతి బి ఎల్ ఓ తమ తమ బూత్ పరిధిలో మ్యాపింగ్ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు. నియోజకవర్గంలోని బి ఎల్ ఒ లకు సంబంధించిన పూర్తి వివరాలను ఎమ్మార్వోను కోరగా, అధికారులు సానుకూలంగా స్పందించి సమాచారం అందజేశారు. నియోజకవర్గంలో 40 ఏళ్లు పైబడిన ఓటర్లు సుమారు 3 లక్షల 50 వేల మంది ఉన్నారని, అందులో ఇప్పటికే 50 శాతం మ్యాపింగ్ పూర్తయినట్లు ఎమ్మార్వో తెలిపారు. అలాగే బి ఎల్ ఎ -2 కు సంబంధించిన అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని సమావేశంలో కోరారు. ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోల్కర్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు బాబురావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు, భద్రతపై అవగాహన సమావేశం

### - కార్మికుల హక్కుల పరిరక్షణకు అగ్రిమెంట్లు తప్పనిసరి : అదిరాల రవికుమార్

మైలర్ దేవ్ పల్లి, మే 16 ( వార్త వేదిక సూర్య ) :



చింతల్‌మెట్ కార్యాలయంలో అమావాస్య సంద ర్భంగా కార్మికుల శ్రేయస్సు, హక్కులు మరియు భద్రత అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలం గాణ ప్రైవేట్ ఎంప్లాయిస్ స్కిల్ అండ్ స్కిల్డ్ వర్కర్ అసోసియేషన్ అధ్యక్షులు అదిరాల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కార్మికుల సమస్యలు, చట్టపరమైన హక్కులు మరియు పని భద్రతపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికులు పని చేసే సమయంలో మేస్త్రీ మరియు ఓనర్ మధ్య తప్పనిసరిగా అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించారు. అలా చేస్తే భవిష్యత్తులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సులభతరం అవుతుందని తెలిపారు. కార్మికుల సేఫ్టీ, సంక్షేమం మరియు అవగాహన పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపు నిచ్చారు. సమావేశానికి ముఖ్య అతిథిగా అడ్వకేట్ కృపానందం హాజరై కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లింగారెడ్డి, నరేందర్ రెడ్డి, హరిబాబు, నరసింహ, శీను, యాదయ్య, మాల కొండయ్య, ఆంజనేయులు, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, మహేందర్, మురళి, ఓంకార్, శ్రీనివాస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శనీశ్వర జయంతి వేడుకల్లో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, మే 16 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని గాన్సీమియా గూడలో ఉన్న శనీశ్వర భగవాన్ దేవాలయంలో శని త్రయోదశి, అమావాస్య, శనీశ్వర జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనీశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరి కష్టాలు తొలగిపోయి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల్లో సముచిత ఏర్పాట్లు చేసిన దేవాలయ కమిటీ సభ్యులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.



సంచిక: 350 వార్త వేదిక సూర్య
హైదరాబాద్
ఆదివారం, మే 17, 2026

# నాలుగు సార్లు గెలిచినా నాలుగు రోజులు నీళ్లివ్వలేరా?

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌పై బీఆర్ఎస్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి నిప్పులు చెరిగారు!

మైలర్ దేవ్ పల్లి,మే 16 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఇక్కడి ప్రజల ఓట్లతో పదవులు అనుభవిస్తున్న ప్రకాష్ గౌడ్, కనీసం నాలుగు రోజులు కూడా సక్రమంగా మంచినీరు ఇవ్వలేకపోవడం సిగ్గుచేటని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్చార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నియోజ కవర్గంలో నెలకొన్న తీవ్రమైన నీటి ఎద్దడిని నిరసిస్తూ ఆయన చేపట్టిన మూడు రోజుల 'వాక్ ఫర్ వాటర్' మహా పాదయాత్ర రెండో రోజు శరవేగంగా దూసు కెళ్లింది. ఈ నిరసనలో భాగంగా నార్సింగి చౌరస్తా నుండి వాటర్ వర్క్స్ ఆఫీస్ వరకు వందలాది మంది మహిళలతో కలిసి కార్తీక్ రెడ్డి భారీ పాదయాత్ర నిర్వహించారు. ఖాళీ కుండలతో రోడ్లపైకి వచ్చిన మహిళలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తారు. అనంతరం వాటర్ వర్క్స్ కార్యాల యాన్ని ముట్టడించి, అధికారులకు వినతి పత్రం అందజేశారు. పాదయాత్ర అనంతరం జరిగిన బహిరంగ సభలో కార్తీక్ రెడ్డి అధికార పక్షంపై పదునైన విమర్శలతో విరుచుకుపడ్డారు. నియోజకవర్గంలో సరిపడా నీరు ఇస్తున్నామని అధికారులు చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. పాదయాత్ర పొడవునా గల్లీగల్లీలో కనిపిస్తున్న వాటర్ ట్యాంకర్లే ఇక్కడి నీటి ఎద్దడికి, స్థానిక ఎమ్మెల్యే చేతగానితనానికి ప్రత్యక్ష నిదర్శనం అని మండిపడ్డారు. మేము మంచినీటి సమస్యపై పోరాటానికి పిలుపునివ్వగానే, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు ఆఘమేఘాలపై అధికారులతో సమీక్షలు జరపడం గుర్తొచ్చిందా? ఇన్నాళ్లూ ప్రజలు అల్లాడు తుంటే ఎక్కడ పడుకున్నారు? రెండు, మూడు రోజులకు ఒకసారి నీళ్లు వదులుతుంటే ఈ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు ఉన్నట్లా? లేనట్లా?" అని కార్తీక్ రెడ్డి నిలదీశారు.మేము మంచినీటి సమస్యపై పోరాటానికి పిలుపునివ్వగానే, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు ఆఘమేఘాలపై అధికారులతో సమీక్షలు జరపడం గుర్తొచ్చిందా? ఇన్నాళ్లూ ప్రజలు




అల్లాడుతుంటే ఎక్కడ పడుకున్నారు? రెండు, మూడు రోజులకు ఒకసారి నీళ్లు వదులుతుంటే ఈ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు ఉన్నట్లా? లేనట్లా?" అని కార్తీక్ రెడ్డి నిలదీశారు. కోకాపేట్‌లో వేల కోట్ల రూపాయల విలువైన భూములను అమ్ముకుం టూ, ఇక్కడి ప్రజలపై ట్యాక్సులు పెంచుతూ ప్రభుత్వం ఖజానా నింపుకుంటోందే తప్ప, స్థానికులకు తాగడానికి నీళ్లివ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతులు రావడం లేదని ఆరోపించారు. నీళ్లు ఇవ్వడం చేతకాని అధికారులు, పాత బకాయిలు కట్టాలంటూ సామాన్య ప్రజలను వేధించడం దుర్మార్గమన్నారు.
తెలంగాణను సాధించి, మిషన్ భగీరథతో ఇంటింటికి నీళ్లిచ్చిన ఘనత కేసీఆర్‌దేనని కార్తీక్ రెడ్డి గుర్తు చేశారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజలు మళ్లీ 'సారు ఒక్కసారి రావాలి' అని కోరుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ ఘాటైన నిరసన పోరాటంలో నర్సింగ్ సర్కిల్ అధ్యక్షుడు కె. విష్ణువర్ధన్ రెడ్డి, రాజేందర్, మైనార్టీ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, డాక్టర్ సాబ్, ఆనంద్, ఫారుక్, వృధా చార్యులు, నరసింహ, నిజాముద్దీన్, చిరంజీవి, మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, రవి యాదవ్, ప్రవీణ్, శ్రీనివాస్, వెంకటేష్, క్రాంతి, వినోద్, మైపాల్, నరసింహ రాజు, సంతోష్, ఆంజనేయులు, జంగయ్య తదితర 300 మందికి పైగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# నార్సింగిలో నీటి కోసం బీఆర్ఎస్ పోరాటం



## - నాలుగు సార్లు గెలిచినా నీళ్లు ఇవ్వలేని ఎమ్మెల్యే ఎందుకు? -- కార్తీక్ రెడ్డి ఫైర్

మైలర్ దేవ్ పల్లి, మే 16 ( వార్త వేదిక సూర్య ) :
ప్రజల సమస్యలపై స్పందించే నాయకత్వమే సమాజా నికి బలం అని మరోసారి నిరూపిస్తూ నార్సింగి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమం నిర్వహించారు. రోజురోజుకు తీవ్రమవుతున్న తాగునీటి సమస్యపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో రాజేంద్రనగర్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం సాగింది.భూగర్భ జలాలు తగ్గిపోవడం, జలమండలి నుంచి సరైన నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న వేళ, సమస్యలపై ప్రశ్నించే ధైర్యం ప్రతి ఒక్కరిలో రావాలని కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. నీరు ప్రతి మనిషి హక్కు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత. ప్రజల అవసరాల కోసం పోరాడటం మా కర్తవ్యం అని అన్నారు. హిమాయత్ సాగర్, గండిపేట వంటి జలాశయాలు సమీపంలో ఉన్నప్పటికీ ప్రజలకు తాగునీరు అందకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల కోసం నిలబడే నాయకత్వమే సమాజాన్ని ముందుకు తీసుకెళ్తుందని, సమస్యలపై ఐక్యంగా పోరాడితేనే పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమానికి స్థానిక కాలనీలు, అపార్ట్మెంట్ల ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతూ కార్తీక్ రెడ్డికి హారతులు పట్టి అభినందనలు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో సాగిన ఈ "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమం నార్సింగిలో చైతన్య యాత్రగా మారింది.
ఈ కార్యక్రమంలో ఎస్. వెంకటేష్, విష్ణువర్ధన్ రెడ్డి, రాము యాదవ్, గుమ్మడి కుమార్, మైసి రెడ్డి, రఘు యాదవ్, కొంపల్లి జగదీష్, రాజేష్ యాదవ్, గురు స్వామి, అశోక్ కుమార్, సంతోష్, నాని, రామకృష్ణ, ఆపోో రాజు, సురేష్, రవీందర్ యాదవ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయం వెనుక రిటర్నింగ్ వాల్ నిర్మించాలి

## కమిషనర్‌కు మార్కండేయ నగర్ వాసుల వినతి

### - నర్సాబాయి కుంట అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు: జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు నర్సాబాయి కుంట అభివృద్ధి

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మార్కండేయ నగర్ సంస్థ ప్రతినిధులు శనివారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్కండేయ నగర్ -- బాబుల్ రెడ్డి నగర్ బస్తీల మధ్య ఉన్న నర్సాబాయి కుంట అభివృద్ధి, స్థానికంగా ఉన్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వీరాంజ నేయస్వామి దేవాలయం వెనుక వైపు రిటర్నింగ్ వాల్ నిర్మించాలని కోరుతూ ఆయనకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ నర్సాబాయి కుంట అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించినట్లు గుర్తు చేశారు. కుంట వద్ద రిటర్నింగ్ వాల్ నిర్మాణంతో పాటు, అక్కడ పార్కును అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే ఆదేశించారని తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో తానే స్వయంగా వివిధ విభాగాల అధికారులతో కలిసి నర్సాబాయి కుంట ప్రాంతాన్ని సందర్శిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చర్యలు చేపడతామన్నారు. ఇందుకు అవసరమైన ప్రభుత్వ నిధుల మంజూరుకు కూడా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్థానికులకు భరోసా ఇచ్చారు.మార్కండేయ నగర్ బస్తీకి చెందిన సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షుడు పి. సూర్యనారాయణ ఆధ్వర్యంలో స్థానికులు కమిషనర్‌ను కలిసి ఇక్కడి సమస్యలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి పొదుపు సంఘం సలహాదారులు ఏరువ సత్యనారాయణ, గద్దె యాదగిరి, ప్రధాన కార్యదర్శి కోట శ్యాం కుమార్, ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, సంయుక్త కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, కోశాధికారి కోట పవన్ కుమార్, పాలకవర్గ సభ్యులు గంజి నరేష్, భూసం బానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి : సిపిఐ

నార్సింగి ( వార్త వేదిక సూర్య )
నార్సింగిలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి ఎస్. మల్లేష్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకుండా ప్రజలపై భారీ భారం మోపు తున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుద లతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు, రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రవాణా ఛార్జీలు పెరగడంతో అన్ని రంగాలపై ప్రభావం పడుతోందన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రిం చాలని, ప్రజలపై భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ గండిపేట్ మండల కార్యవర్గ సభ్యులు ఎం. శంకరయ్య, అంజి, రమేష్, రవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శనీశ్వర జయంతి వేడుకల్లో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్ ( వార్త వేదిక సూర్య )
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని గాన్మియా గూడలో ఉన్న శనీశ్వర భగవాన్ దేవాలయంలో శని త్రయోదశి, అమావాస్య, శనీశ్వర జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనీశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరి కష్టాలు తొలగిపోయి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల్లో సముచిత ఏర్పాట్లు చేసిన దేవాలయ కమిటీ సభ్యులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, మే 16(వార్త వేదిక సూర్య)



బ్రాహ్మణ బస్తీ ఉజ్జయిని పాఠశాల సమీపంలో డ్రైనేజీ పైపు లీకేజీ కారణంగా డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలిచి పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు మాజీ కార్పొరేటర్ డా. సామల హేమ గారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ డా. హేమ సామల జల మండలి వర్క్ ఇన్స్పెక్టర్ వజ్రయ్య గారితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. సమస్య ఎక్కడ తలెత్తిందో గుర్తించి వెంటనే శాశ్వత పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన మరమ్మత్తు పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం మేదిబావి భారత యువజన సంఘం ప్రాంతంలో త్రాగునీరు కలుషితంగా వస్తోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో డా. సామల హేమ గారు ఆ ప్రాంతంలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. కలుషితమైన త్రాగునీటిని పరిశీలించి ప్రజారోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ డా. సామల హేమ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ వజ్రయ్య తదితరులు పాల్గొన్నారు



# హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 16(వార్త వేదిక సూర్య)
దేశంలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో యువతకు రాబోయే హిందూ ఐకత్యను చాటడానికి కార్యక్రమంలో భాగంగా శనివారం మరేడ్పల్లి లేపాక్షి కాలనీలో ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల, పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

## శ్రీరామ కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించిన సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎస్ఐ లక్ష్మయ్య

మైలర్ దేవ్ పల్లి, మే 16 ( వార్త వేదిక సూర్య ) :
ఆధునిక సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల మరియు యువత భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పహాడీషరీఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మీనారాయణ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ వి.లక్ష్మయ్య పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం, జల్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ కాలనీలో సైబర్ నేరాలు, యువత భవిష్యత్తుపై తల్లిదండ్రులతో కలిసి ఒక ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బి.లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ..వయసుకు వచ్చిన పిల్లలు దారి తప్పకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. వారికి నిరంతరం మంచి, చెడుల పట్ల అవగాహన కల్పించాలి. ఆన్‌లైన్ ప్రపంచంలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకుండా పిల్లలను గమనిస్తూ ఉండాలి. పిల్లలు సెల్‌ఫోన్‌లలో, ఆన్‌లైన్‌లో ఎక్కువ సమయం గడపకుండా నిరోధించాలి. అని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ వి.లక్ష్మయ్య మాట్లాడుతూ..
ఆన్‌లైన్‌లో వచ్చే నకిలీ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరగాళ్ల బారిన పడకూడదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తతే ఇటువంటి నేరాలకు చెక్ పెడుతుందని అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు వారితో సమయం గడుపుతూ మంచి విషయాలను నేర్పించాలని సూచించారు.
ఈ అవగాహన కార్యక్రమంలో పహాడీషరీఫ్ పోలీస్ సిబ్బందితో పాటు కాలనీ ముఖ్య నాయకులు, ప్రతినిధులు దూడల సుధాకర్ గౌడ్, కర్నాటి పద్మ, చంద్రకాంత్ మరియు బస్తీకి చెందిన మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

● సర్పంచ్ దేవి తార్య నాయక్



**మహేశ్వరం మే 16 వార్త వేదిక సూర్య:** మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామ పంచాయతీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ దేవి తార్య నాయక్, పాలకవర్గం, గ్రామ పెద్దలతో కలిసి సీసీ రోడ్డు పనులు ప్రారంబించడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి వార్డులో గ్రామ ప్రజల అవసరాలకుఅనుగుణముగా సీసీ రోడ్డు పనులు, విడతల వారీగా పూర్తి చేస్తున్నామని, అధెవిధముగా గ్రామంలో వేసవి కాలములో ఎక్కడ కూడా త్రాగునీటి ఇబ్బందులు ఎదురు కాకుండా చర్యలు తీసుకొని ప్రతి వార్డులో బోర్ మోటార్స్ డ్రిల్లింగ్ చేయడముతో పాటు, అండర్ డ్రైనేజ్ వాటర్ సమస్య లేకుండా చేస్తానని తెలియజేశారు, గ్రామంలో ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలుగా తగిన మౌలిక వసతులు కల్పిస్తానని తెలిపినారు, ఈ కార్యక్రమములో సర్పంచ్ దేవి తవుర్య నాయక్ , గ్రామ ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్, దేవేందర్ నాయక్, వార్డ్ మెంబర్స్, కమ్లి సేవియా నాయక్, సబితా రవికుమార్, సుజాత భాస్కర్ నాయక్, వాలి గోపాల్ నాయక్, సెక్రెటరీ, గ్రామస్థులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉత్తమ సేవలకు అవార్డు పురస్కారం



**మోత్కూరు, మే 16 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో 108 అంబులెన్స్ లో పైలెట్ గా పని చేస్తున్న లాధినేని సోమేశ్వర్ సేవలను గుర్తించి ఆ సంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా మేనేజర్ సలీం శనివారం నకిరేకల్ లో ట్రైనింగ్ లో బాగంగా అవార్డు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ మోత్కూరు మండల పరిధితోపాటు గుండాల, ఆత్మకూరు (ఎం), అడ్డగూడూరు మండలాల ప్రజలకు ఏలాంటి వచ్చిన క్రమంలో 108 కు కాల్ రాగానే తన అంబులెన్స్ ను వేగంగా వెళ్లి క్షతగాత్రులను సకాలంలో సమీప ఆస్పత్రులకు తరలించి అనేకమంది ప్రజలను కాపాడారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం అవార్డు అందుకున్న పైలట్ సోమేశ్వర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ,అవార్డు ఇవ్వడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్జీ ధరలను తగ్గించాలి

సిపిఎం,సిపిఐ పార్టీల రాస్తారోకో



**వలిగొండ:మే 16 (వార్తా వేదిక సూర్య)** బిజెపి నేతృత్వంలో కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ పై 3-39, డీజిల్ పై 3-27, సిఎన్జి పై 2 రూపాయలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం,సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో శనివారం రోజున వలిగొండ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి లు మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలో దేశంలో కొనసాగుతున్న కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం పెట్రోల్,డీజిల్, సిఎన్జి,మరియు వంట గ్యాస్ పై పెంచిన ధరలను ప్రజలందరూ వ్యతిరేకించాలని వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన అనంతరం పెట్రోల్,డీజిల్,ధరల్ని పెంచడం మోడీ ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు నిదర్శనం అన్నారు ఇప్పటికే 14 కిలోల వంట గ్యాస్ పై 60 రూపాయల అదనపు భారం పడుతుందని మరోవైపు ఈ ధరల పెరుగుదల సామాన్యులు నడ్డి విరిచే విధంగా ఉందన్నారు దేశంలో మోడీ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల భారమే కాకుండా వీటి వల్ల మరిన్ని వస్తువుల ధరలు పెరిగి పేద మధ్యతరగతి సామాన్య ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తాయన్నారు ఈ ధరల పెరుగుదల వల్ల ద్రవయోల్బణం పెరిగి ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బ తినే ప్రమాదం ఉందన్నారు దీని ద్వారా ప్రజల యొక్క జీవనంపై తీవ్రమైన పరిణామాలను చూపుతుందన్నారు దేశంలో నాయకత్వ సంక్షోభానికి దూర దృష్టి లోపానికి ఈ ధరల పెరుగుదలనే నిదర్శనమని వెంటనే ప్రజలపై భారాలుపడే ఈ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు ప్రజలందరూ ఈ ధరల పెరుగుదలను వ్యతిరేకించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, సిపిఐ పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు, సిపిఎం,సిపిఐ పట్టణ నాయకులు శీలం ఇందిర,కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య,చొప్పరి వెంకటేశం,మైసోల్ల నరేందర్,యాదయ్య, గుండెగాని నాగరాజు,ఎల్లంకి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన 141 పేద కుటుంబాలకు న్యాయం జరుగుతుంది

దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం మే 16 వార్త వేదిక సూర్య:** మహేశ్వరం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ని కలిసిన మంకల్ వన్ డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో మంకల్ వన్ పరిధిలో వీరికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు మంజూరయ్యాయి, ప్రభుత్వ వైఫల్యం వల్ల హైకోర్టులో కేసు ఉండటం వల్ల వీరు ఇళ్లలోకి ప్రవేశించలేక పోయారు, ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో 2025లో కోర్టు తుది తీర్పు వెలువరించింది. అనంతరం అధికారులు చేపట్టిన రీ-ఎంక్వైరీలో మొత్తం లబ్ధిదారుల నుండి అర్హులైన 141 మందిని గుర్తించి జిల్లా కలెక్టర్, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ కి నివేదికలు అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు,గత ప్రభుత్వంలో అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇళ్ల కేటాయింపులో ఆలస్యం జరుగుతోందని, లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు,లబ్ధిదారుల సమస్యను సావధానంగా విన్న దేప భాస్కర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు, అర్హులైన 141 మంది పేద కుటుంబాలకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని, భరోసా ఇచ్చారు,ఈ విషయాన్ని వెంటనే నియోజకవర్గ ఇన్ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి, అలాగే మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి, ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే లబ్ధిదారులందరికీ గృహప్రవేశం కల్పించేలా పూర్తి బాధ్యత తీసుకుంటానని ఆయన లబ్ధిదారులకు హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో మంకల్ వన్ పరిధిలోని డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# వర్షానికి చెరువుల మారిన తుమ్మలూరు రహదారి

**ఇబ్బంది పడుతున్న వాహనదారులు**

**వర్షపు నీరు వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**వర్షపు నీరు పోయే కుంటలో వెంచర్ నిర్మాణం చేస్తే ఇలాగే ఉంటుంది**

**భవిష్యత్తులో భారీ వర్షాలు పడితే వెంచర్ల నిర్మించిన ఇండ్ల పరిస్థితి ఏంటి...?**

**అక్కడ పొట్టి కుంట పెట్టుకొని వెంచర్ కి అనుమతులు ఎలా ఇచ్చారు**



**మహేశ్వరం మే 16 వార్త వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో చిన్న పాటి వర్షం పడితేనే రోడ్డు చెరువు లాగా మారుతుంది, దీనికి ప్రధాన కారణం భారీగా వర్షం పడినప్పుడు పక్కనే ఉన్న పొట్టి కుంట లోకి వర్షపు నీరు వెళ్ళేది కానీ ఇప్పుడు అక్కడ వెంచర్ చేయడం వల్ల చెప్పు నీరు వెళ్లకుండా రోడ్డుపైన చెరువు లాగా మారింది. అధికారులు వెంచర్ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలి వెంచర్నిర్వహకులు .వర్షపు నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు పడితే రోడ్డుతో పాటు వెంచర్ పూర్తిగా మునిగి పోతుంది వెంచర్ నిర్మాణానికి అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే వర్షపు నీరు పోయే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని



స్థానిక ప్రజలు కోరుతున్నారు. మహేశ్వరం మండల కేంద్రం లోని నుండి తుమ్మలూరు గ్రామానికి వెళ్లాలంటే ఒకటే మార్గం వర్షం పడితే చాలు రహదారి చెరువుల మారుతుంది మహేశ్వరంలో పొట్టి కుంటలో వెచ్చేర్ చేసి ప్లాట్లు చేయడంతో అందులో ఉన్నటువంటి కాల్వ ద్వారా వచ్చే నీళ్లు ఎటు పోలేక అక్కడ ఉన్న కల్వర్టు లో కి వర్షం నీరు పోవడానికి దారి లేక రోడ్డుపై నిలిచి చెరువుల తలపిస్తుంది తుమ్మలూరు గ్రామానికి వాహనదారులు రాకపోకల కొనసాగించాలంటే ఇబ్బందిగా మారింది ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు గాని వెంచర్ లో ఉన్న కాలువను క్లియర్ చేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ నీరు నిలవడంతో మహేశ్వరంలో ఉన్నటువంటి రెండవ వార్డు చెరువుల తలపిస్తుంది అధికారులు తక్షణమే చర్య తీసుకుని ఈ యొక్క సమస్య ను పరిష్కరించాలి కోరుకుంటున్నారు,

# యాదగిరిగుట్ట దేవస్థాన అభివృద్ధిలో భూ నిర్వాసితులు, రైతులకు న్యాయం చేయాలి



**యాదగిరిగుట్ట మే 16 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం పునరుద్ధరణలో భాగంగా భూములిచ్చిన తమకు న్యాయం చేయాలని రైతులు, భూ నిర్వాసితులు శనివారం డిఈవో కు వినతి పత్రం ఉందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండ వెనుక భాగంలో ఉన్న తమ భూములను దేవస్థానంకు ఇస్తే మాకు వ్యాపారం చేయుటకు దుకాణాలు, కొండపై దేవస్థానంలో ఉద్యోగాలు అందిస్తారనే ఆశతో ప్రభుత్వ ఆదేశాలను విస్మరించకుండా కోట్ల రూపాయల విలువచేసే భూములను అప్పగించామని, మాకు ప్రభుత్వ పరిహారం కింద తీసుకున్న భూమికి మాత్రం డబ్బులు అందజేశారు కాని ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో మా కుటుంబీకులకు జీవనోపాధి లేకుండా పోయిందని, బ్రతుకు తెరువు కోసం సొంత ఊరు విడిచి దూరంగా కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నామన్నారు. భూములు కోల్పోయి, వ్యవసాయం లేక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని మేము ఇచ్చిన భూములలో దేవస్థాన వ్రత మండపాలు, వాహన పూజ, అన్నదాన కాంప్లెక్స్, హెలిపాడ్, గోదాం, వాహనాల పార్కింగ్ వంటివి ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కలుగచేస్తున్నారు, కానీ భూ నిర్వాసితులమైన మేము రోడ్డున పడ్డామన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో రోడ్డు ఇరువైపులా ఇండ్లు దుకాణాలు కోల్పోయిన వారికి భూమిపై, ఇంటిపై వెలకట్టి ప్రభుత్వ పరిహారంతో (డబ్బులతో) పాటుగా, ఉండటానికి నివాస స్థలం, కొండ వెనుక భాగంలో దుకాణాలు ఇచ్చినట్లు, భూ నిర్వాసితులమైన మాకు కూడా కొండ వెనుక భాగంలో దుకాణా లు, కొండపై దుకాణాలు, ఉద్యోగ ఉపాధి అవ కాశాలు కల్పించాలని విన్న వించుకుం టున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.నాగరాజు, నర్సింహా, రాములు, ఆర్.మత్స్యగిరి పాల్గొన్నారు.

# ఇద్దరు వృద్ధ మహిళల దారుణ హత్య

● **అప్పు తీర్చలేక పథకం ప్రకారం హత్య చేసి అడవిలో పూడ్చిపెట్టిన నిందితులు**



**మొయినాబాద్ మున్సిపాలిటీ మే 16 (వార్త వేదిక సూర్య)** చేవెళ్ల సరిహద్దులోని ముడిమాల్ రిజర్వ్ ఫారెస్ట్లో వెలుగుచూసిన సంచలన ఘటన మొయినాబాద్ రూరల్..తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేక ఇద్దరు వృద్ధ మహిళలను దారుణంగా హత్య చేసి అడవిలో పూడ్చిపెట్టిన సంఘటన మొయినాబాద్--చేవెళ్ల సరిహద్దులోని ముడిమాల్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. తాండూర్ సీఐ, మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఖాసీంపూర్ గ్రామానికి చెందిన అబేదా బేగం అంగన్వాడీ ఆయాగా పనిచేస్తోంది. ఆమెకు పరిచయమున్న కరీమా బేగంకు సుమారు మూడు సంవత్సరాల క్రితం రూ.2 లక్షలు అప్పుగా ఇచ్చింది. ఇందులో రూ.50 వేల వరకు మాత్రమే తిరిగి చెల్లించగా, మిగిలిన రూ.1.50 లక్షలు ఇవ్వాలని అబేదా బేగం పలుమార్లు ఒత్తిడి చేసింది. ఈ నేపథ్యంలో అప్పు తీర్చలేకపోయిన కరీమా బేగం, తనకు పరిచయమున్న రహమత్, మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామానికి చెందిన నయీమ్తో కలిసి పథకం రచించినట్లు పోలీసులు తెలిపారు. డబ్బుల విషయం మాట్లాడుకుందామని నమ్మించి అబేదా బేగంను ఈ నెల 5వ తేదీన మొయినాబాద్ ప్రాంతానికి రప్పించారు. అనంతరం ఆమెపై దాడి చేసి దారుణంగా హత్య చేసి అడవిలో పూడ్చిపెట్టినట్లు వెల్లడైంది. అయితే అబేదా బేగం కనిపించకపోవడంతో ఈ నెల 4వ తేదీన బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు అయింది. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆమె చివరిసారిగా ఎవరితో మాట్లాడిందనే కోణంలో ఫోన్ కాల్ డేటా, లొకేషన్ ఆధారంగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో కరీమా బేగంతో జరిగిన సంభాషణలు, ఫోన్ లొకేషన్ వివరాలు మొయినాబాద్--చేవెళ్ల సరిహద్దులోని ముడిమాల్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాన్ని సూచించడంతో పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో నిందితులు అబేదా బేగంను హత్య చేసి తోల్కట్ట రెవెన్యూ సర్వే నంబర్ 113 సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పూడ్చిపెట్టినట్లు ఒప్పుకున్నారు. ఇంకా లోతుగా విచారణ చేపట్టగా మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం కోకట్ గ్రామానికి చెందిన మహబూబీ (65), ప్రస్తుతం తాండూర్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటూ గతంలో కరీమా బేగంకు రూ.40 వేల అప్పు ఇచ్చింది. ఆ డబ్బులు తిరిగి ఇవ్వకుండా, ఇస్తానని నమ్మబలికి సుమారు 45 రోజుల క్రితం ఇదే రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతానికి పిలిపించి ఆమెను కూడా హత్య చేసి అడవిలో పాతిపెట్టినట్లు నిందితులు అంగీకరించారు. దీంతో పోలీసులు మహబూబీ కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వారిని సంఘ టన స్థలానికి రప్పించారు. ఇద్దరు మహిళల కుటుంబ సభ్యుల సమక్షంలో మొయినాబాద్ పోలీసులు, తాండూర్ సీఐ, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో శవాలను వెలికితీసి శవపంచనామా నిర్వహించారు. అనంతరం ఆస్తికలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ కేసులో నిందితులను అదుపులోకి తీసుకున్న తాండూర్ పోలీసులు వారిని రిమాండ్కు తరలించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.





యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 350
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
ఆదివారం ,
మే 17, 2026

# రోగులకు పండ్లు పంపిణీ



**మోత్కూరు (అడ్డగూడూరు), మే 16 (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని కొండంపేట గ్రామానికి చెందిన ఇటికాల మెర్సీ (చిన్నారి). 7వ, వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు పూలపెల్లి రాజశేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మేకల పవన్, స్థానిక నాయకులు డప్పు వెంకన్న, పయ్యావుల సాయికుమార్, ఉడుగు మల్లేశం, పెరమండ్ల నిఖిల్, చైతన్య, బండి అరుణ్, దుర్గా, యశ్వంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో అస్తవ్యస్థంగా నిర్వహణ

• కమీషనర్ ఆగ్రహం



**మోత్కూరు, మే 16. (వార్త వేదిక సూర్య):** స్థానిక కొత్త బస్టాండ్ లో నిర్వహిస్తున్న హోటల్, వివిధ కిరాణా షాపులను శనివారం మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య లు.ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోటల్ ఆయా షాపులలో కొన్ని ఆహార పదార్థాలు అసౌకర్యంగా కనిపించడంతో నిర్వాహకులపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నల్లగొండ ఆర్టీసీ ఆర్.ఎం. దృష్టికి కమీషనర్ తీసుకెళ్లారు. ఆయా షాపులలో కొన్ని బిస్కెట్ ప్యాకెట్స్, చిప్స్ ప్యాకెట్లపై ఏలాంటి తేదీలు లేవని ఆర్.ఎం. కు వివరించారు. 15 రోజులలో హోటల్, షాపులలో నాణ్యమైన వస్తువులను అందే విధంగా చర్యలు చేపట్టాలని, లేనియెడల ఆయా షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రయాణికులకు మంచి సౌకర్యం, బాత్రూమ్, లెట్రిన్ పరిశుభ్రంగా ఉండేలా, ఆర్టీసీ బస్టాండ్ లో కంట్రోల్ నియామకం వెంటనే చేపట్టాలని ఆర్. ఎం ను కోరారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



**మోత్కూరు (అడ్డగూడూరు), మే 16 (వార్తా వేదిక సూర్య):** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా ఆదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా విజయోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల పదవ తరగతి పరీక్షల ప్రథమ స్థానం సాధించిన విజేతలకు శాలువాలతో కప్పి మెమొంటోలను అందజేశారు. ఈ క్రమంలో అడ్డగూడూరు కేజీబీవీ పాఠశాల విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచిన మంటిపెల్లి స్నేహ (545) బుషిపాక కీర్తన (536) బీసు శ్రీవర్ష (536) లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సత్యనారాయణ, కేజీబీవీ ఎస్ ఓ పద్మ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# కొండ పైన వర్తక సంఘాన్ని రద్దు చేయాలి

- ▸▸ మంత్రులకు వినతి పత్రం ఇచ్చిన యాదగిరిగుట్ట పరిరక్షణ కమిటీ
- ▸▸ దేవస్థానం ఆదాయానికి గండి కొడుతున్న వర్తక సంఘాన్ని రద్దుచేసి టెండర్లు నిర్వహించాలి





**యాదగిరిగుట్ట మే 16 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట దేవస్థానంలో కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేసి టెండర్లు నిర్వహించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, మరియు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, యాదగిరిగుట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం పేరిట దేవస్థానానికి సంవత్సరానికి 10 దుకాణాలకు కేవలం రూ.1 కోటి 68 లక్షల మాత్రమే చెల్లిస్తున్నారు. అదే ఒక సెల్ ఫోన్ కౌంటర్ టెండర్ సంవత్సరానికి రూ. 2 కోట్ల 22 లక్షల పైగా దేవస్థానానికి ఆదాయం సమకూరుతుంది. ఇదేవిధంగా ఇతర టెండర్లలో కోట్లలో ఆదాయం వస్తుంది. దేవస్థానంలో ప్రతి టెండర్లు ఒక సంవత్సరం కాల పరిమితితో కొత్తవారికి ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించి దేవస్థాన ఆదాయాన్ని అభివృద్ధితోపాటు, భక్తుల సౌకర్యాలు పెంచే ప్రణాళిక చేయాలి. అందరికీ అవకాశాలు కల్పించే దిశగా టెండర్లు జరగాలి, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కొండపైన వర్తక సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న 10 దుకాణాలను రద్దుచేసి అదనంగా 30 కొత్త దుకాణాలు టెండర్లు వేయాలని స్థానికులు, వ్యాపారస్తులు నిరుద్యోగులు, బాధితులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాటబత్తిని ఆంజనేయులు, ఆరేస్వామి, బండ రామస్వామి, దండ బోయిన వీరేష్, బండి వాసు, కర్రే ప్రవీణ్, బండి అనిల్, కొన్నే సంజీవ, గుండ్లపల్లి లింగం, కల్వకొలను సతీష్, స్వర్గం నరేష్, సుదగాని శివ తదితరులున్నారు.

# మరుగుదొడ్డినే ఆ.. మహిళకు ఆశ్రయం

- ఏడాది కాలంగా ఇక్కడే ఉంటూ జీవన ప్రయాణం.



**మోత్కూరు. మే 16 (వార్త వేదిక సూర్య );** మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట (శ్రీకాంతాచారి చౌరస్తా) ప్రాంతంలో ఓ మహిళ పబ్లిక్ టాయిలెట్‌ను ఆశ్రయంగా మార్చుకొని జీవనం సాగిస్తున్న చిత్రం నేటి సమాజానికి అద్దం పడుతోంది. ప్రజల వినియోగం కోసం నిర్మించిన మరుగుదొడ్లు నేడు ఓ నిరాశ్రయ మహిళకు నివాసంగా మారడం అభివృద్ధి మాటల వెనక దాగిన వాస్తవాలను బయటపెడుతోంది. తన పేరు మనిషాబాయి అని, తనది మహారాష్ట్ర అని చెప్పుకున్న ఆ మహిళ అక్కడ ఏ ప్రాంతానికి చెందినదో, ఏ పరిస్థితుల్లో ఇక్కడికి చేరుకుందో స్పష్టమైన సమాచారం లేకపోయినా... ఆమె జీవితం మాత్రం ఎన్నో ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఏడాది కాలంగా మోత్కూరు పరిసరాల్లో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఆమెకు చివరకు తలదాచుకునే స్థలం కూడా దొరకక, ఉపయోగంలో లేని పబ్లిక్ టాయిలెట్‌నే ఇంటిగా మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అంటూ ప్రభుత్వాలు ప్రచారం చేసుకుంటుంటే... మరోవైపు ఓ మహిళ మరుగుదొడ్డిలో నివసించాల్సిన దుస్థితి మానవత్వానికే సవాల్‌గా నిలుస్తోంది. బిక్షాటన చేస్తే మాత్రం ఆమెకు సమాజంలో గౌరవంగా జీవించే హక్కు లేదా అనేది నేడు సమాజం ప్రశ్నిస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిరోజూ ఈ ప్రాంతం గుండా వెళ్తున్నా ఈ చిత్రం వారి కంటపడలేదా లేక కనిపించినా కనికరం కలగలేదా అనే ప్రశ్నలు ప్రజలల్లో వినిపిస్తున్నాయి. ఇంకా బాధాకరమైన విషయం ఏమిటంటే... ప్రజలకు ఉపయోగపడాల్సిన పబ్లిక్ టాయిలెట్లు నిర్వహణ లోపంతో పనికిరాకపోయిన, కనీసం ఓ నిరాశ్రయురాలికి ఆశ్రయం ఇస్తున్నాయంటూ స్థానికులు వ్యంగ్యంగా మాట్లాడుకోవాల్సిన పరిస్థితి రావడం. ఏర్పడింది. ఇది కేవలం ఓ మహిళ కథ కాదు...సమాజం అంచుల్లో మిగిలిపోయిన అనేక మంది నిరాశ్రయుల జీవన వాస్తవం. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి ఆ మహిళకు ఆశ్రయం, ఆహారం వైద్య సహాయం అందించడంతోపాటు, ఆమె కుటుంబాల వివరాలను సేకరించి పునరావాసం కల్పించాలి. అదేవిధంగా ప్రజల కోసం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు విధియోగంలోకి ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై బాద్యులపై చర్యలు తీసుకోవాలి

- సిపిఎం డిమాండ్

**మోత్కూరు, మే 16 (వార్త వేదిక సూర్య):** నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ చేసిన బాద్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోత్కూరు లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ .దేశవ్యాప్తంగా వైద్యవిద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే ( నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రెన్స్ టెస్ట్ ) పరీక్షల్లో వరుసగా జరుగుతున్న అవకతవకలు విద్యార్థుల భవిష్యత్ ను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయన్నారు ప్రతి ఏడాది లక్షలాది మంది విద్యార్థులు వారి తల్లితండ్రులు శ్రమ ఖర్చులతో ఈ పరీక్షకు సిద్ధమవుతుంటే ప్రశ్నపత్రాల లీకేజీలు,మాస్ కాపీంగ్ మార్కుల మానిప్యూలేషన్ వంటి ఘటనలు విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అవలంభిస్తున్న విధానాలు విద్యను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి నెట్టివేయడం వల్లే, ప్రభుత్వ విద్యావ్యవస్థ బలహీనపడి అవినీతి పెరుగుతుందని ఆరోపించారు. విద్యార్థుల ప్రతిభకు న్యాయం జరగాలంటే పరీక్ష నిర్వహణలో సంపూర్ణంగా పారదర్శకత ఉండాలని, కేంద్రప్రభుత్వం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ( ఎన్ టీ ఏ ) ను వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా విస్తరించిన కోచింగ్ మాఫియా వల్ల పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ లో నిర్వహించే నీట్ పరీక్షలకు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. నీట్ పరీక్ష లీకేజ్ పై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో గాని, స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ తో సమగ్ర దర్యాప్తు జరిపించి బాద్యులైన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు



# స్వర్ణకారులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి



**మోత్కూరు, మే 16 (వార్త వేదిక సూర్య):** స్వర్ణకార వృత్తి దారులకు ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటుచేసి 50 ఏళ్లు నిండిన స్వర్ణకారులకు నెలకు 5000 పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏ వెంకటాచారి, జయప్రసాద్ లు అన్నారు. శనివారం స్వర్ణకారుల వృత్తిదారుల మండల సమావేశం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చిమాసియా దేశాల యుద్ధ ప్రభావాలు ఆందోళనకరంగా మారి బంగారం రేట్లు హెచ్చుతగ్గులు జరుగుతున్నాయని తెలిపారు. ఒకవైపు పెరుగుతున్న బంగారం రేట్లు మరోవైపు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల హైదరాబాద్ ఓ సభలో మాట్లాడుతూ దేశ ప్రజలు బంగారం కొనుగోలు చేయవద్దని ప్రకటన జారీ చేశారని, తద్వారా 20 నుంచి 30% కొనుగోలు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం కొనుగోలు తగ్గిపోవడం వలన స్వర్ణకార వృత్తిదారులకు గిరాకులు లేక కుటుంబాలు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఇందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యామాయ ఏర్పాటు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 10 ఎకరాల స్థలంలో స్వర్ణఖల వృత్తి మార్కెట్ ఏర్పాటు చేసి స్వర్ణకారుల కులవృత్తిని కాపాడాలని కోరారు. సమావేశంలో స్వర్ణకారుల వృత్తి దారుల మండల ఉపాధ్యక్షులు కొల్లోజు నరేందర్, బోగోజు నర్సింహ్మాచారి, సజ్జనం నాగభూషణం, పూర్ణాచారి, సజ్జనం మనోహర్, సురేష్, కార్యదర్శులు ఆంజనేయులు, బ్రహ్మాచారి, బ్రహ్మం ,చేపూరి అనిల్, నవీన్ కోశాధికారి మోత్కూరు జగన్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**